ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి-4 సంచిక: 05 పేజీలు - 8 వెల- రూ 5:00

ఆదివారం 21, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## రైతులను పట్టించుకోకుండా కెసిఆర్ యాత్రలు

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**




**మహబూబ్‌నగర్,మే20(ప్రజా మంటలు):** సీఎం కేసీఆర్ రైతులను పట్టించుకోకుండా ఇతర రాష్ట్రాల్లో నేతలకు డబ్బులు పంచుతున్నాడని సీఎం కేసీఆర్ పై మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోళ్లు జరక్క రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నా పట్టింపు లేదన్నారు. రైతులు రోడ్డెక్కుతున్నా కనిపించడం లేదా అని అన్నారు. మహబూబ్ నగర్ లో పర్యటించిన ఆయన అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా సీఎం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటల బీమా పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. అకాల వర్షాలకు ఇక్కడి రైతాంగం నష్టపోతే బీఆర్ఎస్ నాయకులు నాందేడ్ లో పర్యటిస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదలకు డబల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించకుండా.. ప్రగతి భవన్, సచివాలయాన్ని రికార్డ్ సమయంలో కట్టానని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని కోరారు. మే 30 నుంచి జూన్ 30 వరకు జరిగే మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాకి ప్రజలు మద్దతివ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.



## రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు

- మంత్రులు,అధికారులతో సిఎం సమీక్ష

**హైదరాబాద్,మే20(ప్రజా మంటలు):** రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ప్రతిపాదనలపై సీఎం అధికారులతో చర్చించారు. రాష్ట్రం ఈ 9 ఏండ్లలో సాధించిన విజయాలను ప్రతిబింబించేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. ఆయా కార్యాక్రమాల నిర్వహణను సిఎం కెసిఆర్ అడిగి తెలుసుకున్నారు. జూన్ 2న ప్రారంభమై 21 రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాల ప్రణాళికను సిద్ధం చేసేందుకు శుక్రవారం సచివాలయంలో మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గత 9 ఏండ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ ఉత్సవాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని, జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఉత్సవాలపై రూపొందించే డాక్యుమెంటరీల గురించి సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఆయా శాఖలు సాధించిన విజయాలను చాటిచెప్పేలా శాఖలవారీగా డాక్యుమెంటరీలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



## కర్నాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం

- సిఎంగా సిద్దరామయ్య ప్రమాణస్వీకారం
- డిప్యూటి సిఎంగా డికె శివకుమార్ ప్రమాణం
- జనాల కేరింతల మధ్య అట్టహాసంగా సాగిన కార్యక్రమం
- రాజకీయ ప్రముఖులు, సిఎంలు పలువురు హాజరు
- సిఎంలు కెసిఆర్, మమతా బెనర్జీల గైర్హాజరు

**బెంగళూరు,మే20(ప్రజా మంటలు):** కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య శనివారంప్రమాణస్వీకారం చేశారు. అతిరథ మహారథుల మధ్య కర్ణాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సిద్ధరామయ్య చేత ప్రమాణస్వీకారం చేయించారు. డిప్యూటీ సీఎంగా పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ కూడా ప్రమాణస్వీకారం చేశారు. వీరితో పాటు మరో 8 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వీయాదవ్, రాజస్థాన్

మిగతా... 2లో

## యుద్ధం ప్రపంచానికి సమస్య

- దీనిని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు
- జెలెన్‌స్కీతో భేటీలో ప్రధాని మోడీ హామీ
- యుద్ధం తరవాత తొలిసారి ఇరు నేతల కలయిక

**టోక్యో,మే20(ప్రజా మంటలు):** జీ 7 సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలు పెట్టిన తరవాత ఈ ఇద్దరు నేతలు కలవడం ఇదే తొలిసారి. గతంలో చాలా సందర్భాల్లో ఉక్రెయిన్‌కి మద్దతుగా నిలిచిన భారత్..అటు రష్యాతోనూ మైత్రి కొనసాగించింది. ఈ రెండు దేశాలతో చాలా బ్యాలెన్స్‌డ్‌గా వ్యవహరించింది. అయితే... తామెప్పుడూ శాంతికే కట్టుబడి ఉంటామని ప్రధాని చాలా సార్లు చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ ఇదే విషయమై ప్రస్తావించారు. కొన్నిసార్లు ఫోన్ చేసి మరీ మాట్లాడారు. ఇప్పుడు జెలెన్‌స్కీతో నేరుగా భేటీ అయిన క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు మోదీ. ఇది అంతర్జాతీయ సమస్య అని వెల్లడించిన మోదీ...ఈ సమస్యని రాజకీయ కోణంలో చూడకూడదని తేల్చి చెప్పారు. ఇది కేవలం మానవతా దృష్టితో చూడాల్సిన విషయం అని స్పష్టం చేశారు. 'ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం కేవలం

మిగతా... 2లో




## సోమేశ్ రాకతో... చెత్తబుట్టలోకి 111జీవో

- భూములు కొన్న తరవాతనే జీవో రద్దు
- భూ క్రయ విక్రయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- ఆరు నెలల్లో తెలంగాణను అమ్మే ప్లాన్‌లో కెసిఆర్
- తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన జీవన్ రెడ్డి



**హైదరాబాద్,మే20(ప్రజా మంటలు):** సోమేష్ కుమార్ రావడంతోనే 111 జీవో రద్దు జరిగిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. 111జీవో పరిధిలో 30వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఆరు నెలల్లో తెలం గాణని వీలైనంత అమ్మడమే కేసీఆర్ లక్ష్యంగా కనిపిస్తోంది అంటూ ఆరోపించారు. కేసీఆర్‌కి మెమోరీ లాస్ స్టార్ట్ అయిందని, కేసీఆర్ జ్ఞాపక శక్తి కోల్పోయాడని సీఎం కేసీఆర్ పాలనపై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేసీఆర్ ఏమేం మాట్లాడాడో గుర్తు రావాలంటే పాత వీడియో రికార్డులు చూడాలని అంటూ జీవన్ రెడ్డి సలహా ఇచ్చారు. దళి తులు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన భూములను కేసీఆర్ లాక్కొని అమ్మకానికి పెడుతున్నాడం టూ జీవన్ రెడ్డి ఆరోపించారు. రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ది చేకూరేందుకు 111 జీవోన రద్దు చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.111 జీవో పరిధిలో ఫాంహౌజ్ కట్టుకుంటేనే పెద్ద లీడర్ అనేలాగా పరిస్థితి తయారైందని, బీఆర్ఎస్ నాయకులు ఫామ్‌హౌజ్‌లు కట్టుకోవడానికే తెలంగాణ వచ్చినట్టు ఉందంటూ జీవన్ రెడ్డి విమర్శలు చేశారు. తెలంగాణలో జీవో 111 రద్దు నిర్ణయంపై ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కోసమే జీవో 111 రద్దు నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. జీవో 111పై వేసిన కమిటీ రిపోర్టును బహిర్గతం చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ముందుగానే రైతుల నుండి భూములు కొని ఆ తర్వాతే జీవో 111 రద్దు చేశారని, ఒక్కో నేత వద్ద వందల ఎకరాల భూమి ఉందని జీవన్ రెడ్డి ఆరోపించారు. జీవో 111 పరిధిలో భూముల క్రయ విక్రయాలపై శ్వేత పత్రం విడుదల

మిగతా... 2లో





## అండమాన్, నికోబార్ దీవులను తాకిన నైరుతి

భారత వాతావరణశాఖ కీలక సమాచారం

2లో..

### ప్రజానాడి






## మహబూబ్‌నగర్-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

**అభివృద్ధికి రవాణా సౌకర్యం ముఖ్యమన్న కిషన్ రెడ్డి**

**మహబూబ్‌నగర్,మే20(ప్రజా మంటలు):** మహబూబ్‌నగర్- విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (12862) రైలును కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభిం చారు. శనివారం మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జెండా ఊపి రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ ప్రాంతం అభివఅద్ధి చెందాలన్నా రోడ్డు, రైలు, ఎయిర్ కనెక్టివిటీ ఉండాలన్నారు. వెనుకబడిన పాలమూరు జిల్లా అభివృద్ధి చెందాలంటే కనెక్టివిటీ అవసరమన్న ఆయన.. త్వరలో ఈ ప్రాంతానికి అనుసంధానిస్తూ జాతీయ రహదారులు అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్‌ను షాద్‌నగర్‌లో ఆపాలని స్థానికులు కోరారని, ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే జీఎం దఅష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్రమంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా మంటలు తెలంగాణ జాతీయ దినపత్రిక
నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాలలో....
విలేఖరులు కావలెను
అభిరుచి, అనుభవం, ఆసక్తి గలవారు సంప్రదించండి:
93915 33339, 93484 22113, 8106 1947 33

# యుద్ధం ప్రపంచానికి సమస్య

**మొదటిపేజీ తరువాయి..**

ఆ దేశానికే పరిమితం కాదు. ఇది ప్రపంచ సమస్య. పలు విధాల్లో ప్రపంచాన్ని ఇది ప్రభావితం చేసింది. అలా అని ఈ సమస్యని ఆర్థిక, రాజకీయ కోణంలో చూడడం సరికాదు. నా వరకూ ఇది కచ్చితంగా



మానవతా దృష్టిలో ఆలోచించాల్సిన విషయం. మానవ విలువలు కాపాడడం కోసం ప్రయత్నించాల్సిన సందర్భమిది. యుద్ధం వల్ల ఎంత నష్టం జరుగుతుందో, ఆ బాధ ఎలా ఉంటుందో మా అందరి కన్నా మీకేతెలుసు. గతేడాది భారత్‌కు చెందిన విద్యార్థులు ఉక్రెయిన్ నుంచి తిరిగొచ్చారు. అక్కడి పరిస్థితులేంటో చెప్పినప్పుడు నాకు మీ కష్టాలేంటో తెలిసొచ్చింది. ఈ సమస్య పరిష్కారానికి భారత్ తరపున మీకు అన్ని విధాలా సహరించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాని మోడీతో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఉన్నారు. ఏడాదిన్నరగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి జెలెన్ స్కీతో తాను ఫోన్ లో మాట్లాడానని..ఇప్పుడు ఆయన్ను కలిసే అవకాశం వచ్చిందని ప్రధాని మోదీ తెలిపారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచానికి ఒక సమస్యగా మారిందని చెప్పారు. ఈ యుద్ధం అన్ని దేశాలపై అనేక రకాలుగా ప్రభావం చూపుతోందన్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధాన్ని రాజకీయ, ఆర్థిక సమస్యగా చూడటం లేదని....మానవత్వానికి సంబంధించిన సమస్యగా భారత్ చూస్తోందన్నారు. మానవ విలువలకు సంబంధించిన సమస్య అని పేర్కొన్నారు. యుద్ధం వలన కలిగే బాధలు ఏంటో భారత కంటే ఉక్రెయిన్కే ఎక్కువ తెలుసన్నారు. యుద్ధం వల్ల భారత్ విద్యార్థులు ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చినప్పుడు అక్కడి పరిస్థితుల గురించి విద్యార్థులు చెప్పిన వివరాలు చూస్తే ఉక్రెని యన్లు అనుభవించిన బాధలను అర్థం చేసుకోగలన మన్నారు. భారత్ తరపున.. తన వ్యక్తిగత సామర్థ్యం మేరకు యుద్ధానికి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని జెలెన్స్కీకి మోడీ భరోసా ఇచ్చారు. జపాన్ ప్రధానికిషిదా ఆహ్వానం మేరకు జపాన్ ప్రెసిడెన్సీలో జరుగుతున్న జీ7 సమ్మిట్‌కు ప్రధానని నరేంద్ర మోడీ హాజరయ్యారు. మే 19 నుంచి మే 21 వరకు జీ7 శిఖరాగ్ర సదస్సు జరుగనుంది. ఈ సదస్సు పూర్తయ్యేంత వరకు ప్రధాని మోడీ హిరోషిమాలోనే ఉండనున్నారు. ఈ సదస్సులో భాగంగా భారత్ మూడు అధికారిక సెషన్లలో పాల్గొంటుంది. ఇందులో మొదటి రెండు సెషన్లు మే 20న, మూడో సెషన్ మే 21న జరుగుతుంది. మొదటి రెండు సెషన్లలో ఆహారం, ఆరోగ్యం, లింగ సమానత్వం, వాతావరణ మార్పులు, పర్యావరణం వంటి అంశాలపై చర్చలు నిర్వహిస్తారు. మూడో సెషన్‌లో శాంతియుత, స్థిరమైన ప్రగతిశీల, ప్రపంచం వంటి అంశాలపై చర్చిస్తారు. వీటిపై ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు. జీ7 గ్రూప్‌లో అమెరికా , యూకే, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, కెనడా, జపాన్ దేశాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఈ గ్రూప్‌కు జపాన్ అధ్యక్షత వహి స్తోంది. అయితే జీ 7 దేశాల కూటమిలో భారత్ కు సభ్యత్వం లేకున్నా.. జపాన్ ప్రధాని కిషిడా ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఆ దేశం వెళ్లారు. సమ్మి?ట్?లో పాల్గొనేందుకు భారత్ సహా మరో ఏడు కీలక దేశాలను ఆహ్వానించింది. పాన్లోని హిరోషిమాలో జీ7 సమ్మిట్ వర్కింగ్ సెషన్‌లో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని మోడీకి,ఆ దేశ ప్రధాని ఫ్యూమియో కిషిడా ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత ఫ్యూమియో కిషిడాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. భారత్-జపాన్ సంబంధాల బలోపేతం, వ్యాపార, వాణిజ్య భాగస్వామ్యంపై కీలక చర్చించారు. జపాన్ తో పాటు.. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, వియత్నాం ప్రధాని ఫామ్‌మిన్ చిన్ లతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

జీ7 సదస్సులో పాల్గొనేందుకు జపాన్ వెళ్లిన ప్రధాని నరేంద్ర మోడీ.. హిరోషిమాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. గాంధీ విగ్రహం అహింస ఆలోచనను ముందుకు తీసుకెళ్తుందంటూ మోడీ ట్విటర్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి సంబంధించిన ఫోటోనుషేర్ చేశారు. హిరోషిమాలోని గాంధీ విగ్రహం చాలా ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుందని....శాంతి, సామరస్యం అనే గాంధేయ ఆదర్శాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రతిధ్వనిస్తాయన్నారు. మిలియన్ల మందికి బలాన్ని ఇస్తాయి..అని ప్రధాని మోడీ జపాన్ భాషలో ట్వీట్ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లో తేడాలు రావద్దు

### తరుగు పేరుతో దోపిడీ చేస్తే చర్యలు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హెచ్చరిక

**జనగామ,మే20(ప్రజా మంటలు):** ధాన్యం తరుగు విష యంలో తేడాలొస్తే సహించేది లేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. రైతులను ఆదుకోవ డానికి ప్రభుత్వం తరపున సీఎం కేసీఆర్ ధాన్యం కొనుగోలు చేస్తున్నారని వెల్లడించారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలిం చారు. ధాన్యం కొనుగోలు తీరును గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ.. రైతులు పంటల విషయంలో అకాల వర్షాల కారణంగా అనేక సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. రైతులను ఆదుకోవడానికి సీఎం కేసీఆర్ అన్ని చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎక్కడా లేని విధంగా పంటల నష్టాలకు పరిహారం ఇవ్వడంతో పాటు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని మంత్రి వెల్లడిం చారు. తడిసిన ధాన్యానికి సైతం మద్దతు దొరకే లభిం చేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. అధికారులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని, రైతులకు అండగా నిలవాలని సూచించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎలాంటి అపోహలు, అనుమానాలకు తావులేకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులకు సహకరించాలని కోరారు.

# సోమేశ్ రాకతో... చెత్తబుట్టలోకి 111జీవో

**మొదటిపేజీ తరువాయి..**

చేయాలన్నారు. ఆరు నెలల్లో తెలంగాణను అమ్ముకుని పోవాలని కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని, అందులో భాగంగానే జీవో 111ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ట్రిపుల్ వన్ జీవో పరిధిలోని భూములు అన్నీ రైతుల చేతుల్లో నుండి బడా బడా వ్యాపార వేత్తలు, బీఆర్ఎస్ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, వారి కోసమే జీవో 111ను రద్దు నిర్ణయం తీసుకున్నట్లు ఆరోపించారు. చెరువులన్నీ కబ్జా చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. హైదరాబాద్ జంట జలాశయాలను ఎలా కాపాడతారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ట్రిపుల్ వన్ జీవో రద్దుతో ప్రధానంగా లాభపడేది రాజకీయ నాయకులు, భూస్వాములు, వ్యాపారస్తులు. 84 గ్రామాల పరిధిలో ఉన్న భూముల్లో 50 శాతానికి పైగా క్రయవిక్రయాలు ఇప్పటికే జరిగిపోయాయి. లక్ష ఎకరాలకు నాలా కన్వర్ట్ చేస్తే 10 వేల కోట్ల రూపాయలకు పైగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. లక్ష ఎకరాల్లో ప్రభుత్వం భూమి 30 వేల ఎకరాలు ఉంది. 30 వేల ఎకరాలను అలాట్‌మెంట్ పేరుతో అమ్ముకుంటే మరో 50 వేల కోట్ల రూపాయలు వస్తాయి. మళ్లీ ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో చెప్పలేం కాబట్టి ఈ 6 మాసాల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని అందినకాడికి అమ్ముకుని పోవాలన్నదే కేసీఆర్ లక్ష్యంగా కనిపిస్తోంది. రెండో సారి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ట్రిపుల్ వన్ జీవో పరిధిలో జరిగిన భూముల క్రయవిక్రయాలు, భూ బదిలీలపై ప్రభుత్వం వైట్ పేపర్ పబ్లిష్ చేయాలి. దాంతో అసలు విషయం బహిర్గతం అవుతుంది. అసలైన రైతుల వద్ద 25 శాతం భూములు కూడా ఉండవు. రైతులందరినీ పక్కకు జరిపి, జీవో 111 రద్దును తెరపైకి పట్టుకొచ్చారు. రైతుల నుండి భూముల కొన్న వారికి లబ్ది చేకూరే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన విధానం ఉంది. హిమాయత్ సాగర్, గండి పేట ఉస్మాన్ సాగర్ జలాశయాలను ఏ విధంగా కాపాడతారు? కాళేశ్వరం ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం కాదు. అది అడిషనల్ సోర్సు. నేచురల్ సోర్స్ ను నిర్వీర్యం చేసి.. కాళేశ్వరం నుండి నీళ్లు తీసుకొస్తా, ఈ జలాశయాలు అవసరం లేదు అనడం మంచిది కాదు. చెరువులు అన్నింటినీ కబ్జా చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. జీవో 111 రద్దుపై పునఃపరిశీలించాలి' అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలతో ఈ నెల 24 రాహుల్ గాంధీ సమావేశమవుతారని తెలిపారు. కొత్తవారు పార్టీలోకి వస్తే పాతవారు.

ఇబ్బంది పడతారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ దళితులకు ఏమీ చేయలేదని విమర్శించారు. 2వేల నోట్ల రద్దుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పందించారు. తాను 2వేల నోటు చూడక రెండు మూడు నెలలు అవుతోంది. తాను ఎప్పుడు ఏటీఎంకి వెళ్లి డబ్బులు డ్రా చేసినా 500 నోట్లే వస్తున్నాయి. 2వేల ఎక్కడికి చేరాలో అక్కడికి చేరిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

# ఢిల్లీపై అధికారాలపై కేంద్రం పట్టు

### సుప్రీంలో రివ్యూ పిటీషన్ దాఖలు

**న్యూఢిల్లీ,మే20(ప్రజా మంటలు):** ఢిల్లీపై అధికారాలపై సుప్రీంలో రివ్యూ పిటీషన్‌ను కేంద్రం దాఖలు చేసింది. ఢిల్లీలో శాసన, కార్యనిర్వాహక అధికారం ప్రజా ప్రభుత్వానిదేనంటూ మే 11న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్యాంగ ధర్మాసనం తీర్పును సమీక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టును కేంద్రం ఆశ్రయించింది. రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు భిన్నంగా లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు



అధికారాలు కట్టబెడుతూ కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. కొత్త ఆర్డినెన్స్ ద్వారా సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం తీర్పును కేంద్రం నీరు గార్చింది. ఆర్డినెన్స్ ద్వారా అధికారుల బదిలీ, పోస్టింగ్‌లకు సిఫార్సు చేసే అధికారాన్ని నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీకి కేంద్రం కట్టబెట్టింది. పేరుకు సీఎం అథారిటీకి అధ్యక్షుడే అయినా కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఢిల్లీ హోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిలను కేంద్రం సభ్యులుగా చేసింది. మెజారిటీ నిర్ణయం ప్రకారమే ఎల్జీ నిర్ణయం తీసుకోవచ్చని ఆర్డినెన్స్ స్పష్టం చేసింది. అథారిటీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయితే ఎల్జీ విచక్షణాధికారం మేరకు నిర్ణయం తీసుకునే అధికారాన్ని కూడా కేంద్రం కట్టబెట్టింది. ఈ నెల 11న ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ - రాష్ట్ర ప్రభుత్వ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఢిల్లీపై పూర్తి అధికారం ప్రజా ప్రభుత్వానిదేనని సుప్రీం తేల్చి చెప్పింది. ప్రజల చేత ఎన్నుకున్న ప్రభుత్వం చేతుల్లోనే అధికారం ఉండాలని.. ఎల్జీ చేతుల్లో కాదని సుప్రీం స్పష్టం చేసింది. ప్రభుత్వాధికారులపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉండాలని.. లేదంటే తమను ఎవరూ తాకలేరన్న భావన అధికారుల్లో పెరుగుతుందని పేర్కొంది. తద్వారా జవాబుదారీతనం లేకుండా పోతుందని అభిప్రాయపడింది. నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ - ఢిల్లీ (ఢిల్లీ ప్రభుత్వం) మిగతా రాష్ట్రాల్లో ప్రభుత్వం మాదిరిగానే భావించాలని సుప్రీం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ అధికారాలను విస్తరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తీర్పులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది.

### కర్నాటకలో కొలువుదీరిన

# కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి..**

ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్, చత్తీస్ గడ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్



సోరెన్ , సీపీఐ నేత డీ. రాజా, మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, సినీ నటులు, మక్కల్ నీది మయం అధ్యక్షులు కమల్ హాసన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బెంగళూరులో కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడాయి. భారీ కటౌట్లు దర్శనమిచ్చాయి. ఎప్పుడెప్పుడా అని కాంగ్రెస్ అభిమానులంతా ఎదురు చూసిన ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. కంఠీరవ స్టేడియం వేలాది మంది కార్యకర్తలతో నిండిపోయింది. సిద్ధరామయ్య, శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసే సమయంలో ఒక్కసారిగా జనమంతా కేరింతలు కొట్టారు. చాలా సేపటి వరకూ ఆ ప్రాంతం వాళ్ల అరుపులతో మారుమోగింది. ఈ కార్యక్రమానికి కీలక నేతలు హాజరయ్యారు. ప్రముఖ నటుడు, రాజకీయ నేత కమల్ హాసన్ కూడా వేదికపై కనిపించారు. అయితే...ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ కనిపించలేదు.

# కర్నాటకలో విద్వేష మార్కెట్ మూత

### ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు

### అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవడంతో ప్రభుత్వం ఏర్పాటు

### ప్రమాణస్వీకరం అనంతరం మీడియాతో రాహుల్

**బెంగళూరు,మే20(ప్రజా మంటలు):** కర్ణాటక ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛమైన, అవినీతి రహిత పాలన అందిస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన సందర్భంగా 'మేం 5 వాగ్దానాలు చేశాం.. 2 గంటల్లో అమలు చేస్తాం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలా గెలిచిందంటూ వివిధ విశ్లేషణలు జరిగాయి. నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. పేదలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతులకు బాసటగా నిలవడం వల్లే కాంగ్రెస్ గెలుపు సాకారమైంది. కర్ణాటకలో విద్వేష మార్కెట్‌లు మూతబడి.. లక్షలాది ప్రేమ దుకాణాలు తెరుచుకున్నాయి. కాంగ్రెస్ గెలిచిన తర్వాత.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలా గెలుపొందింది అని చాలా విషయాలు రాశారు. భిన్నమైన విశ్లేషణలు జరిగాయి.. పేదలు,



రాహుల్ మాట్లాడారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తామని అన్నారు. కర్ణాటక ముఖ్య మంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. వారి చేత కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ప్రమాణం చేయించారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తమ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని చెప్పారు. దళితులు, ఆదివాసీలకు వెన్నంటే ఉన్నందున కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు 5 ప్రధాన హామీలు ఇచ్చిందని రాహుల్ గుర్తు చేశారు.

'మేము ఎప్పుడూ తప్పుడు హామీలు ఇవ్వము. ఏది చెప్పామో అదే చేస్తాం. మరో ఒకటి రెండు గంటల్లోనే కేబినెట్ తొలి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశం లోనే ప్రజలకు ఇచ్చిన 5 హామీలకు చట్టబద్ధత కల్పిస్తాం' అని అని తెలిపారు.

### పోలీస్ కమిషనరేట్

# పునర్ వ్యవస్థీకరణ

- జూన్ 2నుంచి అందుబాటులోకి కొత్త పోలీస్ స్టేషన్లు
- పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ప్రకటన

**హైదరాబాద్,మే20(ప్రజా మంటలు):** పెరిగిన నగర జనాభాకు అనుగుణంగా కొత్తగా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే నగర కమిషనరేట్ను విస్తరిస్తున్నారు.



35 ఏండ్ల తర్వాత హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌ను పునర్ వ్యవస్థీకరించినట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో జూన్ 2వ తేదీ నుంచి కొత్త పోలీసు స్టేషన్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నగరంలో పెరుగుతున్న జనాభా మేరకు కొత్త పీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 35 ఏండ్ల కింద కమిషనరేట్ పరిధిలో 25 లక్షల జనాభా ఉండేది. ఇప్పుడు నగర జనాభా 85 లక్షలకు పెరిగిందన్నారు. శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం కేసీఆర్ చెప్పారని సీపీ గుర్తు చేశారు. నేపథ్యంలోనే కమిషనరేట్ పరిధిలో 2 కొత్త డీసీపీ జోన్లు, 11 ఏసీపీ డివిజన్లు, 11 కొత్త లా అండ్ ఆర్డర్ పీఎస్‌లు, 13 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లతో పాటు 5 కొత్త ఉమెన్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సచివాలయం కోసం కొత్త పీఎస్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సెక్రటేరియట్ పీఎస్‌ను బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సెక్రటేరియట్ పీఎస్‌కు స్పెషల్‌గా ఇద్దరు ఏసీపీలు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ కోసం ఒక డీసీపీతో పాటు 148 మంది పోలీసులను కేటాయించినట్లు తెలిపారు.



# హైదరాబాద్‌లో అలియంట్ గ్రూపు సంస్థ సెంటర్

### కెటిఆర్ అమెరికా పర్యటనలో వెల్లడి

**హైదరాబాద్,మే20(ప్రజా మంటలు):** అమెరికాకు చెందిన అలియంట్ గ్రూపు సంస్థ .. హైదరాబాద్‌లో కొత్త సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ రంగంలో అలియంట్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆ కంపెనీకి చెందిన సీఈవో ధవల్ జాదవ్‌ను హూస్టన్‌లో మంత్రి కేటీఆర్ కలిశారు. కన్సల్టింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పవర్‌హౌజ్‌గా పేరుగాంచిన అలియంట్ గ్రూపు .. హైదరాబాద్‌లోని బీఎఫ్ఎస్ఐ రంగాన్ని బలోపేతం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంలో ఆ సంస్థ కొత్తగా 9 వేల మందిని రిక్రూట్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మ్యాక్స్, అకౌంటింగ్, ఆడిట్ సర్వీస్, ఐటీ టెక్నాలజీకి చెందిన యువతకు ఇదొక సదావకాశం అవుతుందని మంత్రి తెలిపారు. బీఎఫ్ఎస్ఐ పరిశ్రమకు హైదరాబాద్ నగరం కేంద్ర బిందువుగా మారుతోందని, అలియంట్ సంస్థ తీసుకున్న నిర్ణయం ఆ నగరంపై ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూపుతుందని మంత్రి తన ట్వీట్‌లో వెల్లడించారు. హూస్టన్‌లో ఉన్న అలియంట్ గ్రూపు ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మంత్రి కేటీఆర్‌కు అక్కడ ఘన స్వాగతం లభించింది. ఆ కంపెనీ ఉద్యోగులు మంత్రి కేటీఆర్‌కు వెల్కమ్ పలికారు. పూలదండలు వేసి ఆహ్వానం పలికారు.

# భూకబ్జాదారుల చేతుల్లో కెసిఆర్ బందీ

### 111జివో రద్దు వెనక రహస్యం ఇదే

### ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,మే20(ప్రజా మంటలు):** ప్రభుత్వం భూ కబ్జాదారుల చేతుల్లో బందీ అయ్యిందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వ్యాపారులు,రాజకీయ నేతల మెప్పు కోసమే 111 జీవో ఎత్తేశారని విమర్శించారు. హిమాయత్ సాగర్,ఉస్మాన్ సాగర్లు పాలకుల ధన దాహానికి బలి కాబోతున్నాయన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల వేల ఎకరాల భూములను అక్రమంగా కొనుగోలు చేసిన



రియల్ ఎస్టేట్ మాఫియా గుప్పిట్లో కెసిఆర్ ఉన్నారని అన్నారు. వారికి అనుకూలంగా ఉండేందుకు నిర్నయం తీసుకున్నారని అన్నారు. ఇంతన్నా దారుణం మరోటి ఉండదన్నారు. జంటజలాశయాల ఉనికికి ప్రమాదం ఏర్పడిందన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్‌కు రైతుల గోడు పట్టదని అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పొట్టకూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళిన పేదల గోడు కెసిఆర్‌కు పట్టదన్నారు.బాధితుల కోసం 500 కోట్ల రూపాయిలతో సంక్షేమనిధి,ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేస్తానన్న హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. బిఎస్పీ అధికారంలోకి రాగానే గల్ఫ్ కార్మికుల కోసం ఉద్యోగ,ఆరోగ్య భద్రత, ఏజెంట్ల మోసాలు లేనిపాలసీని అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# కాళేశ్వరం పుణ్యంతో పంటలే పంటలు

### ధాన్యాగారంగా మారిన తెలంగాణ

### మంత్రి హరీశ్‌రావు వెల్లడి

**సిద్దిపేట,మే20(ప్రజా మంటలు):** యాసంగిలో భారీగా పంట పండిందంటే అది సీఎం కేసీఆర్ పుణ్యమేనని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం పూర్తి కావడం వల్లే వేల టన్నుల ధాన్యం పండుతుందని ఆయన గుర్తుచేశారు. రైతు పడించిన ప్రతి గింజా ప్రభుత్వం కొంటుందని.. గిట్టుబాటు ధర కూడా ఇస్తుందని తెలిపారు. పక్కా రాష్ట్రంలో వరి ధాన్యం కొనడం లేదని మంత్రి విమర్శించారు. అక్కడి రైతులు తెలంగాణకు వచ్చి ధాన్యం అమ్ముకుంటున్నారని చెప్పారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో



మంత్రి హరీశ్ రావు పర్యటించారు. పెద్దమ్మ దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత తిమ్మాయిపల్లి నుంచి నర్మెట్ట వరకూ రూ.86 లక్షల వ్యయంతో.. రోడ్డు పునరుద్ధరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. తెలంగాణ వచ్చాక ఆకుపచ్చ పల్లెలుగా మారాయని మంత్రి హరీష్ రావు అన్నారు అన్నారు. రైతులు పంట మార్పిడి చెయ్యాలని సూచించారు. ఇలా చేస్తే పంటలకు రోగాలు రాకుండా ఉంటాయని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు వాడకం దగ్గించాలని, రైతులు పంట దిగుబడి కోసం జీలుగు, జనుము వాడాలని సూచించారు. రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టొద్దని.. అలా చేస్తే భూమి బలం తగ్గుతుందని పేర్కొన్నారు. రైతుల కరెంట్ బిల్లు కేసీఆర్ కడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాలిపోయే మోటర్లు, ఎండిన పొలాలు ఉండేవని హరీశ్ రావు విమర్శించారు.

## జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం

### తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా సీనియర్ జర్నలిస్ట్ అల్లె రాము



**కోరుట్ల మే 20 (ప్రజామంటలు):** జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, అడ్వకేట్ అల్లె రాము ను నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున , రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అల్లె రాము మాట్లాడుతూ.... చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేసి, చేనేత సంఘం బలోపేతానికి పాటు పడుతానన్నారు. తన నియమానికి కృషి చేసిన జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున, రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజా లకు అల్లె రాము కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజ సేవలో ముందు ఉండాలి

### జనగామ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు

**జనగామ మే 20 (ప్రజామంటలు):** సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని పేదలకు సేవ చేస్తేనే తృప్తి ఉంటదని జనగామ



ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు అన్నారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చింతకింది కృష్ణమూర్తిని పూల మాలతో శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణా కర్ రాజు మాట్లాడుతూ.... మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజల్లో గుర్తింపు వస్తదని అందుకు అనుగుణంగా ఉండాలన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని చూడకుండా పనిచేయాలని కోరారు.

## జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం

**రాయికల్ మే 20 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ లావుద్య సంధ్యారాణి మాట్లాడుతు



ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్య సేవలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అభివృద్ధి పనులు, వైద్య సేవలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్య క్రమంలో మెడికల్ ఆఫీసర్ కస్తురి సతీష్ కుమార్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, తహసిల్దార్ అబ్దుల్ ఖాయ్యూం, సర్పంచ్ పాలకుర్తి రవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి,స్టాఫ్ నర్స్ మౌనిక, సునీత, ఫార్మసిస్టు దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రంజిత్, ఏఎన్ఎం లావణ్య, పంచాయతీ కార్యదర్శి కవిత కమిటీ సభ్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విఆర్ఏలను రెగ్యులరైజ్...చేయటం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు ధన్యవాదాలు

**జగిత్యాల మే 20 (ప్రజామంటలు):** విఆర్ఏ లను రెగ్యులరైజ్ చేయటం, వారిని వివిధ ప్రభుత్వ విభాగాల్లో సర్దుబాటు చేయటం గురించి రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల జగిత్యాల నియోజకవర్గ విఆర్ఏ లు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి పుష్ప గుచ్ఛమ్ అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కొంత ఆలస్యం అయినా ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యోగుల పక్షాన



ఉంటారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తెలంగాణలో అమలు చేస్తున్నారని అన్నారు. విఆర్ఏ లకు ప్రభుత్వం అండగా నిలిచిందని అని అన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ, మౌలిక వసతుల కల్పన చేస్తున్నారని, పార్కు, వైకుంఠ ధామం, కంపోస్టు షెడ్డు ఇలా అనేక కార్యక్రమాలు గ్రామాల్లో అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమంలో, కోట్లలో నిధులు మంజూరు అయ్యాయనీ అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో విద్య వ్యవస్థ అణచివేతకు గురైంది అని, నేడు ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వకీల్, జగిత్యాల మండల విఆర్ఏ ల అధ్యక్షులు శంకర్, మంచాల మహేష్, సుధాకర్, వెంకట్ రాజం, గంగనర్సయ్య, రజాక్, గంగాధర్, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ మాదిగలకు

## బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**జనగామ మే 20 (ప్రజామంటలు):** దళిత బంధు విష యంపై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులను కొడు కులంటూ అవమానపరిచిన ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. జనగామలో ఎం.ఆర్.పి.ఎస్. జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ " తుంగతుర్తిలో ప్రజల విశ్వాసం కోల్పోయి అసహనంతో ఉన్న కిషోర్ ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను అవమానపరుస్తున్నాడని అన్నారు. అహంకారం, బలుపు, అధికార మదం తగ్గించుకొని మాట్లాడకపోతే తీవ్ర మూల్యం చెల్లించుకొక తప్పదని హెచ్చరించారు. గ్యాదరి కిషోర్ అవినీతికి, అక్రమాలకు, ఇసుక దందాకు, చిల్లర రాజకీయాలకు రాష్ట్రంలో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాడని అన్నారు.

ప్రజాప్రతినిదిగా హుందాగా మాట్లాడాల్సింది పోయి వీధి రౌడీలా ప్రవ రిస్తున్నాడని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలు నాలుక చీరేస్తారని అని హెచ్చరించారు. తుంగతుర్తిలో అత్యదిక ఓట్లు కలిగిన మాదిగలను అవమానించిన కిషోర్‌కి వచ్చే ఎన్నికల్లో మాదిగలే రాజకీయ ఘోరీ కడతారని హెచ్చరించారు. దళిత బంధు పథకాన్ని అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం అట్టర్ ప్లాప్ అయిందని అన్నారు.

దళిత బంధు ద్వారా దళితులకు ఇస్తున్న డబ్బులు కెసిఆర్ ఫాం హౌస్ నుండో గ్యాదరి కిషోర్ ఇసుకు దందాలో తీసుకున్న కమిషన్ నుండి ఇస్తున్నవి కావనే సత్యం తెలుసుకోవాలని అన్నారు. తరతరాలుగా దోపిడీకి గురైన ప్రజలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటినే ప్రభుత్వం ఇస్తుందే తప్ప గ్యాదరి కిషోర్ ఇంట్లో నుండి ఇస్తున్నవి కావు అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి గ్యాదరి కిషోర్ ను బిఆర్ఎస్ పార్టీలో నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో టికెట్టు ఇవ్వొద్దని హెచ్చరించారు. గ్యాదరి బహిరంగ క్షమాప ణలు చెప్పకపోతే గ్యాదరి కిషోర్ నియోజకవర్గంలో తిరుగలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఎస్.పి జనగామ సీనియర్ నాయకులు గుర్రం శాంసన్ మాదిగ, జనగామ మండల ఇంచార్జ్ నిర్మాల భాస్కర్ మాదిగ, జిల్లా నాయకులు గువ్వల రవి మాదిగ, సందేన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.ఎఫ్. నాయ కులు కొయ్యడ భాస్కర్ మాదిగ, అంతగల్ల మధు మాదిగ, కంతి రాము మాదిగ, అల్వాల రాజేష్ మాదిగ, తుర్కపల్లి శ్రీనివాస్ మాదిగ, చింత నరేష్ మాదిగ, మేడ ప్రసాద్ మాదిగ, నాల్కపల్లి రాము మాదిగ, అంబాల నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇక్కట్లు వర్ణనాతీతం

### డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి మే 20 (ప్రజామంటలు):** వరి ధాన్యం కొను గోలు కేంద్రాల్లో రైతుల ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయని, రైతుల ఇబ్బందులను నివారించేందుకు తగు



తక్షణ చర్యలు తీసుకోవాలని జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ కోరారు. ధర్మపురి మండలం ఆరపెల్లి, దొంతాపుర్, మగ్గిడి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గత 15 రోజులుగా లారీలు రావడం లేదని గ్రామ రైతులు జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా శనివారం లక్ష్మణ్ కుమార్ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలని సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.... రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువస్తే గత 30 రోజులుగా ఎండను సైతం లెక్కచేయకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తుందో అని ఎదురు చూడటం జరుగుతున్నదని, ధాన్యం మీద కప్పడానికి కవర్ల కిరాయి కూడా రైతులే భరించాల్సి వస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఒక ప్రత్యేక అధికారి ఉండేవారని, కానీ ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఏ ఒక్క అధికారి పర్యవేక్షణ లేదని, మిల్లర్లు అడ్డగోలుగా కటింగ్ చేస్తూ రైతులను దోచుకుంటున్నారని, మంత్రి కొప్పుల ఈశ్వర్‌గా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రతి గింజ కొనుగోలు చేస్తాం అని ప్రకటనలు చేయడం జరుగుతుందని, అవి ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకుండా ఆచరణలో కూడా ఉండాలని, వెంటనే మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించి లారీలను వెంటేనే కొనుగోలు కేంద్రాల వద్దకు పంపించి తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని, అదే విధంగా మిల్లర్ల దోపిడీని కట్టడి చెయ్యాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

## ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

### ప్రభుత్వానికి-ప్రజలకు వారధిగా ప్రభుత్వాధికారులు ఉండాలి

### కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ మే 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్పర్సన్ పాగాల సంపత్ రెడ్డి, అధ్యక్షతన జరుగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ పాగాల సంపత్ రెడ్డి, మాట్లాడుతూ.... ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిన నేపథ్యంలో రైతుల నుండి ప్రతి గింజలు కొనుగోలు చేస్తామన్నారు, పంట నష్టం పై వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని జిల్లా పరిషత్ సభ్యులకు అధికారులు అందుబాటులో ఉంటూ వారి పర్యటన సమయాల్లో సమాచారం అందించాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో సమన్వయంతో పని చేయాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, మాట్లాడుతూ.... జిల్లాలో ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ వ్యూహం ద్వారా ముందుకు వెళ్లామని ప్రత్యేక బృందాలు నియమించి ప్రతిరోజు టెలీ కాన్ఫరెన్స్ లు, సమావేశాలు రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తున్నామని వారం రోజుల్లో పూర్తి లక్ష్యం చేరేందుకు



అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జిల్లాలో అన్ని విభాగాల ద్వారా జరిగే అభివృద్ధి పనులు సమయానుకూలంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని సంబంధిత అధికారులు అందరికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు సభ్యులు లేవనెత్తిన అంశాలకు శాఖల వారీగా అధికారులు సమాధానం ఇచ్చారు, పెండింగ్లో ఉన్న అంశాలను వెంటనే పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల కోసం వెళ్లి జిల్లా అధికారులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ద్వారా స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జడ్పీ సీఈఓ ఎన్. వసంత, జిల్లా పరిషత్ సభ్యులు, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కాజీపేట ఏసీపీ శ్రీనివాస్





**ఎల్కతుర్తి మే 20 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండ లంలోని ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ ఐకెపి సెంటర్లో వరి ధాన్యాన్ని పరిశీలిస్తూ ఐకెపి సెంటర్ ఇన్చార్జి కొమ్మిడి కవితను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు తరుగు పేరు మీద ఎంత కట్ చేస్తున్నారని ఎక్కువ కట్ చేస్తే రైతులు కంప్లైంట్ ఇవ్వాలని మిల్లర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న రైతు గడ్డం ఇస్తారును అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై జక్కుల పరమేష్ పోలీస్ సిబ్బంది ఎంపిపిఐ అధ్యక్షులు రాజయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



### కులవృత్తుల వారికి కుటుంబానికి

## లక్ష ఆర్థిక సహాయ ప్రకటన

### హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘ నాయకులు

**జగిత్యాల మే 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బిసి సంఘ నాయకులు ముఖ్యమంత్రి కేసిఆర్ బీసీ కుల వృత్తుల వారికి కుటుంబానికి లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రకటించగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి ధన్యవాదాలు తెలిపి, స్వీట్ తినిపించి, హర్షం వ్యక్తం చేసిన జగిత్యాల బీసీ సంఘం నాయకులు గాజుల నాగరాజు, సమిండ్ల శ్రీనివాస్, శ్రీ మంజరి, తోట మల్లీఖార్జున్, క్యాదాసు నవీన్, అబ్దుల్ అజీజ్, ముఖేష్ ఖన్నా, వంశీ బాబు, ఆడేపు సత్యం, పెండెం గంగాధర్, గంగిపెల్లి శేఖర్, కొలగాని సత్యం, గంగప్రసాధ్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ మే 20 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన ఎస్ లావణ్య కు సీఎం సహాయనిధి ద్వారా



మంజూరైన 60 వేల చెక్కును జి. సుగుణ కి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 12 వేల రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, సమిండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు తోట మల్లీకార్జున్, క్యాదాసు నవీన్, తదితరులు ఉన్నారు.

### ఒక లక్షా 50 వేల ఎల్ఓస్ని అందజేసిన

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్ మే 20 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 16వ వార్డ్‌కి చెందిన తుమ్మనపెల్లి రమేష్ కాలు ఇన్ఫెక్షన్ తో భాద పడుతూ ఉండగా స్థానిక కౌన్సిలర్ కూతురు రాజేష్ ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 1లక్ష 50వేల రూపాయల ఎల్ఓసిశ ని రమేష్ కు ఈరోజు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ గారు.గతంలో సైతం 1 లక్ష 50 వేల ఎల్ఓస్ని అందజేసి మొత్తం గా 3 లక్షల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే గారికి రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు క్యాదాసు నవీన్, జుంబర్తి రాజ్ కుమార్, కూతురు శేకర్,శ్రీరామ్ భిక్షపతి, ఏనుగుల రాజు, చందా పృథ్వి, వంశీ బాబు, గంగాధర్, చందు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్‌లో

## 986/1000

### ఇంటర్మీడియట్ జిల్లా ఫస్ట్ ర్యాంకర్ 'గుంటిపల్లి అశ్విత'

### ల్యాప్ టాప్ బహూకరించిన మంత్రి హరీష్ రావు

**హుస్నాబాద్ మే 20 (ప్రజామంటలు):** హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్ లో ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన ఇంటర్మీడియట్ ఎంపిసి ఇంగ్లీష్ మీడియం రెండవ సంవత్సరం చదివిన గుంటిపల్లి



అశ్విత 986/1000 జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ స్టేట్ లో 7వ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఈ రోజు తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థికి అభినందనలు తెలిపి ల్యాప్ టాప్ అందజేసిన ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు.

# నోట్లరద్దుతో సాధించిందేమిటి?

మోడీ ప్రభుత్వానికి నోట్ల రద్దు వ్యవహారం ఓ ఆటగా మారింది. నోట్ల రద్దుతో ఎందరో ప్రాణాలు హరీమన్నాయి. దానికి జవాబు లేదు. వేయినోట్ల స్థానంలో 2వేల నోట్లను తీసుకుని వచ్చారు. దానికీ సమాధానం లేదు. ఇప్పుడు ఆ రెండువేల నోట్లను రద్దు చేస్తున్నారు. దీనికీ సమాధానం లేదు. ఎందుకు తెచ్చారు..ఎందుకు రద్దు చేశారో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంది. మనది నిరంకుశ రాజు ఏలుబడిలో ఉన్న ప్రభుత్వం కాదు. మనం ప్రజాస్వామ్యంలో అదీ...ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. అయినా మోడీ అధికారం చేపట్టిన తరవాత పక్కనున్న చైనా లాగా నిర్ణయాలు తీసుకోవడమే తప్ప ప్రజలకు చెప్పడం లేదు. సాగు చట్టాలను రైతుల ప్రయోజనాల కోసం తెచ్చామన్నారు. రద్దు చేశారు. ప్రయోజనాలేంటో చెప్పలేదు. రద్దు చేసేప్పుడు కూడా కలిగే లాభనష్టాలను చర్చించలేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నా..ఈ ఎనిమిదేళ్లలో ఏ ఒక్క నిర్ణయంపైనా చర్చ జరపడం లేదు. నోట్ల రద్దుపైనా పార్లమెంట్‌కు జవాబు ఇవ్వలేదు. అలాగే ఇప్పుడు 2వేల నోటు రద్దుపైనా వివరణ లేదు. ఇంతటి నిరంకుశ విధానాలను గతంలో ఎప్పుడూ చూసివుండం. ఓవైపు రూపాయి పతనం అవుతున్నా దిద్దుబాటు చర్యలు లేవు. తనకు అవసర మైన విషయాల్లో మాత్రమే మోడీ మాట్లాడుతారు. ప్రజలకు సంబంధించిన విషయాల్లో మాత్రం నోరు మెదపడం లేదు. నల్లధనాన్ని అరికడుతామన్న నెపంతో 2016 నవంబర్‌లో రూ.500, రూ.1000 రద్దు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో జరిగిన గందరగోళం అంతా ఇంతాకాదు. ఈ నిర్ణయంపై దేశ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత, ఆగ్రహావేశాలు వ్యక్తమైననా కించిత్తు కూడా చలించలేదు. ఇప్పుడు రూ.2వేల నోటు రద్దుపై కూడా ఎలాంటి చప్పుడు లేకుండా నిర్ణయం తీసుకున్నారు. నిజానికి ఇది ఓ రకంగా దేశ ప్రజల జీవితాలతో ఆడుకునే చర్య తప్ప మరోటి కాదు. రూ.2వేల నోటుకు కాలం చెల్లిందని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చావు కబురు చల్లగా చెప్పడంపట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది. ఆర్థికరంగ నిపుణులు సైతం తప్పుబడుతున్నారు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ ఈ చర్యపై తీవ్రంగా స్పందిస్తూ నిప్పులు చెరిగింది. నోట్లను రద్దు చేసుకుంటే మార్చుకోవడంలో మాత్రం సవాలక్ష తిరకాసులు పెడుతున్నారు. కేవలం 20వేలు మాత్రమే పొందాలని నిబంధన పెట్టడం ఏమిటో అర్థంకాదు. గతంలో పెద్ద నోట్లరద్దు వల్ల దెబ్బతిన్న దేశ ఆర్థికవ్యవస్థ



ఇప్పటికీ కోలుకోలేకపోతున్న విషయం తెలిసిందే. మరోసారి అలాంటి అనాలోచిత నిర్ణయం తీసుకోవడంలో అర్థం లేదు. ఆర్థికరంగ నిపుణులను కనీసంగా అయినా సంప్రదించిన దాఖలాలు లేవు. నల్లధనాన్ని అరికట్టడానికని గతంలో రూ.500, రూ.1000 పెద్ద నోట్లు రద్దు చేసి సమర్థించుకొన్నా ప్రజలు మిన్నకున్నారు. ఇప్పుడు మరోమారు అలాంటి చర్యలకే పాల్పడుడున్నారు. నోట్లరద్దు తరవాత రూ.2వేల నోటు తీసుకుని రావడం ఏమిటని మేధావులు, ఆర్థిక నిపుణులు, ప్రజలు ప్రశ్నించినా సమాధానం రాలేదు. ఇప్పటికే ఇది చలామణిలో లేదు. ముద్రణకూడా ఆపేశారు. ఉన్న నోట్ల చలామణి తక్కువే. అయినా ఇప్పుడు అదే రూ.2వేల నోటును రద్దు చేయడమంటే మరోమారు ప్రజలను వెర్రివెంగళప్పలను చేయడం తప్పమరోటి కాదు. దేశంలో నల్లధనం చలామణి లేకుండా చేస్తామని, విదేశీ బ్యాంకులలో దాచుకున్న నల్లధనాన్ని తీసుకొచ్చి పేదల జన్‌ధన్ ఖాతాలలో జమ చేస్తామని ప్రగల్భాలు పలికినా ఒక్కటీ అమలుకు నోచుకోలేదు. తిరిగి రూ.2వేల నోటు రద్దుకు సమాధానం చెప్పకుండా ప్రధాని మోడీ జపాన్‌కు చెక్కేశారు. రూ.2వేల నోట్ల ఉపసంహరణను వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఆర్బీఐ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు భావించాలని ఆర్థికరంగ నిపుణులు అభిప్రాయపడ్డారు. 2వేల నోట్లు మొత్తంగా బ్లాక్ అయ్యాయని బడా వ్యాపారవేత్తలు నల్లధనం ఉన్నవారి వద్దనే ఇవి నిలిచిపోయాయని ప్రభుత్వం భావించివుంటే దానిని ఖచ్చిలంతగా చెప్పాల్సింది.గతంలో కూడా పెద్ద నోట్ల రద్దు చేస్తూ హడావుడిగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నపుడు బ్లాక్‌మనీ నియంత్రణ కోసమేనని ప్రకటించింది. కేవలం ఆరేళ్ల కాలం లోనే ఎన్నో దుష్ఫలితాలను చూశాం. అయినా మళ్లీ రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించడంలో అర్థం లేదు. కరెన్సీ నోట్లతో ఇలా ఆడుకోవడం సరికాదు. ఈకోవలో ఇప్పుడు చలామణి అవుతున్న రూ.500ల నోట్లు కూడా ఉంటాయో లేదోనని సగటు మనిషి ఆందోళన చెందే దశకు వచ్చింది. ఇంత ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నప్పుడు, కారణాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. ఆర్బీఐ కూడా ఈ నిర్ణయంపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. కానీ ఈ రెండూ జరగగేలదు.అసలు రూ.2వేల నోటు ఎందుకు తీసుకొచ్చారు? ముద్రణ,నగదు సరఫరాకు ఎంత ఖర్చయింది? ఆర్థిక వ్యవస్థపై ఎంత భారం పడుతుంది? ఇలాంటి దుబారా ఖర్చులు ఎందుకు చేస్తున్నారు? అన్న ప్రశ్నలకు జవాబు ఇచ్చుకోవాల్సిన బాధ్యత ఆర్‌బిఐపైనా ఉంది. ఎన్నికల ముందు ప్రతిపక్షాలకు చెందిన బడా నాయకులు డబ్బులు దాచుకున్నారేమోనని, బ్లాక్‌మనీ ఉందేమోననే అనుమానంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు భావించాలి. ఒకవేళ ప్రభుత్వం అలా అనుకుని ఈ నిర్ణయం తీసుకుని ఉంటే ప్రజలకు వివరించాలి.

తాజా నిర్ణయంతో దేశానికి ఎలాంటి ప్రయోజనం పొందుతుందో చెప్పాలి. మోదీ సర్కార్ భారత దేశం ప్రజాస్వామ్య దేశమనే విషయాన్ని మరిచిపోయి, తానూ చైనా లాగా నియంతలాగా భావిస్తున్నట్లుగా ఉంది. ఇలాంటి నిర్ణయాలతో దేశ ప్రజల జీవితాలతో ఆడుకోవద్దు. నిర్ణయాలను ప్రజల ముందుంచాలి. ప్రజల్లో చర్చ చేయాలి. చట్టసభల్లో చర్చించాలి. అంతేగానీ ఏకపక్షంగా తనకు ఇష్టమైనదే దేశానికి ఇష్టం కావాలన్న రీతిలో నిర్ణయాలు తీసుకోవడం సరికాదని మోడీ గుర్తిస్తే మంచిది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## రామయ్య దారి

ఒక ఊరిలో రామయ్య అనే పేద రైతు ఉండేవాడు. గ్రామానికి దూరంగా ఒక గుడిసెలో రామయ్య తన భార్య సూరమ్మ తో జీవించేవాడు.

రామయ్య పేదవాడైనప్పటికీ ఇతరులకు సహాయం చేసే మనసు కలవాడు. భార్య సూరమ్మ కూడా భర్తకు ఎల్లవేళలా సహకారం అందించేది. పక్కగ్రామానికి పోవాలంటే ఆ ఊరి ప్రజలు రామయ్య గుడిసెను దాటి వెళ్ళాలి. అందుకే సంవత్సరం పొడవునా తన గుడిసె



బయట మట్టి కుండలో నీళ్లు పెట్టి ఆ దారి గుండా వెళ్ళే బాటసారుల దాహార్తిని తీర్చేవాడు. అ మార్గంలో నీరు అమృతమే. ఎందుకంటే ఆ చుట్టుపక్కల చుక్క నీరు దొరకని పరిస్థితి. అయినా రామయ్య భార్య సూరమ్మ చాలా దూరం వెళ్లి నీరు తెచ్చేది. ఆ మట్టి కుండలో పోసేది. ఆ దారి గుండా వెళ్లే ప్రతి ఒక్కరూ రామయ్య గుడిసె దగ్గర ఆగి, చల్లని నీళు తాగి , బయట కాసేపు విశ్రమించి వెళ్లేవారు. అందుకే ఆ మార్గాన్ని అందరూ "రామయ్య దారి... రామయ్య దారి"అని పిలిచేవారు.

ఒక రోజు ఆ రాజ్యాన్ని పాలించే మహారాజు శివ వర్మ, మంత్రి విభూషణ గుర్రాలపై వస్తున్నారు. వారికిచాలా దాహం వేసింది. సమీపంలో ఎక్కడ వారికి నీరు దొరకలేదు. చాలా దాహం వారికి వేస్తున్నది. నీటి కోసం అలా వస్తూ వస్తూ రామయ్య దారిలోకి ప్రవేశించారు. కొంచెం ముందుకు వెళ్ళేటప్పటికి రామయ్య గుడిసె దగ్గర మట్టి నీటి కుండ కనబడడంతో ఆగి అక్కడ నీరు తాగి దాహం తీర్చుకున్నారు. వారికి చాలా ఆనందం కలిగింది. అక్కడే కాసేపు విశ్రమించారు.

బయటకు వెళ్లిన రామయ్య గుడిసె దగ్గరికి వచ్చి, రాజును, మంత్రిని చూసి నమస్కరించాడు. మహారాజు రామయ్య తో"ఈ గుడిసె ఎవరిది?"అని అడిగారు."ఈ గుడిసె నాదే మహారాజా!"అని సమాధానం ఇచ్చాడు రామయ్య.

ఇంతలో రామయ్య భార్య సూరమ్మ ఆ దారి గుండా కడవతో నీరు పట్టుకుని వచ్చి మట్టి కడవలో పోసింది. మహారాజును, మంత్రిను చూసి నమస్కరించింది. ఎండలో నీరు తేవడం వలన బాగా అలసిపోయి ఉంది."ఎక్కడినుండి నీరు తెస్తున్నావమ్మా! మేము ఈ ప్రాంతంలో చాలా చోట్లనీరు కోసం వెతికాము. ఎక్కడ లభ్యం కాలేదు"అని అన్నారు.

సూరమ్మ రాజు గారితో "మహారాజా! సుమా రు రెండు మైళ్ళు దూరంలో ఉన్న నీటి కొలను నుండి తెస్తున్నాను"అని చెప్పింది. మహారాజు గారు, మంత్రిగారు ఆశ్చర్యపోయారు.

ఇంతలో ఆ దారి గుండా వెళ్లే బాటసారులు అక్కడ ఆగారు. మహారాజు,మంత్రి నుచూసి నమస్కరించారు. రాజుగారు రామయ్యకు సూరమ్మ కు అడుగుతున్న ప్రశ్నలు విని"మహారాజా! రామయ్య దంపతులు సంవత్సరం పొడవునా ఈ రహదారి గుండా వెళ్ళే బాటసారుల దాహార్తిని తీరుస్తూనే ఉంటారు.

పరిసరాల్లో నీటి తావులు లేకున్నా చాలా దూరం వెళ్లి నీరు తెచ్చి ఈ మట్టి కడవలో ఉంచి అందరి దాహార్తిని తీరుస్తారు."అని చెప్పారు. వారి సాయం చేసే గుణానికి రాజు ముగ్ధులయ్యారు. "మీరు చేస్తున్న ఈ సేవ చాలా మంచిది. ఈ రాజ్య మహారాజుగా, మీ సేవలను కొనియాడుతున్నాను. మీకు నా సహాయం ఎల్లవేళలా ఉంటుంది. మీకేం కావాలో కోరుకోండి"అని రామయ్య దంపతులను అడిగారు.

రామయ్య మహారాజు గారితో"మా గ్రామంలో ప్రజలు త్రాగునీరు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. చాలా సుదూరం నడిచి వెళ్లి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉంది. అందుకే మీరు దయ తలచి గ్రామంలో మంచినీటి బావులను తవ్వించండి. అలాగే మా గ్రామంలో పిల్లలు చదువుకోడానికి వీలుగా పాఠశాలను నిర్మించండి"అని కోరాడు.

మహారాజు గారు రామయ్య అడిగిన కోరికలనువిని "రాజ్యంలో మంచి నీటి కొరత తీర్చడం, పిల్లల చదువుకు పాఠశాల అందుబాటులోకి తేవడం నా బాధ్యత. అది నేను నెరవేరుస్తాను. మీకోసం ఏమైనా కోరికలు కోరుకోండి"అని రాజుగారు మరలా అడిగారు.

కానీ రామయ్య దంపతులు"మీరు ఆ మేలు చేస్తే అదే మాకు పది వేలు"అని రాజుగారితో అన్నారు. రాజుగారు వాళ్ళ యొక్క మంచి గుణాన్ని మెచ్చుకొని, ఆ గ్రామ అధికారిని పిలిపించి అతనితో"వెంటనే ఈ గ్రామంలో త్రాగునీరు కొరత తీర్చే విధంగా బావులు, ఖర్చుకు వెనకాడకుండా త్రవించమని, పిల్లల చదువుకు పాఠశాలను ఏర్పాటు చేయమని" ఆదేశాలు ఇచ్చారు.

మహారాజు గారు వచ్చిన సంగతి తెలిసి గ్రామస్తులందరూ రామయ్య గుడిసె దగ్గరకు చేరారు. మహారాజు మాటలు విని చాలా సంతోష పడ్డారు. తమ గ్రామానికి త్రాగునీటి సౌకర్యం, పిల్లల చదువుకు పాఠశాల రామయ్య ద్వారా రావడం తో రామయ్య దంపతులకుకృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

– మొర్రి గోపి, కవిటి,
శ్రీకాకుళం జిల్లా, 8897882202

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై చిన్నచూపు

గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామాలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. సర్పంచ్‌లు పోటీపడి గ్రామాలను బాగుచేసుకుంటున్నా...వారికి డబ్బులు దక్కడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తంచేసిన సిఎం కెసిఆర్ ..తామూ వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని




గగమనించడం లేదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగిస్తున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా.. వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది.గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుద్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇంటింటికీ మరుగుదొడ్లు ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. అందుకే వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో జోరుగా దీనిపై శ్రద్ధ పెడుతున్నా లక్ష్యాన్ని మాత్రం సాధించడం లేదు. వ్యక్తిగత మరగుదొడ్లు నిర్మించు కోకుంటే ప్రభుత్వ పథకాల అమలు నిలిపి వేస్తామని హెచ్చరించడం మొదలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలతో ప్రచారం సాగుతోంది. తెలంగాణలో పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు.పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, వూళ్ల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను,పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# పర్యావరణ ప్రేమికుడు సుందర్‌లాల్ బహుగుణ

## మే 21... సుందర్‌లాల్ బహుగుణ వర్ధంతి

ప్రఖ్యాత పర్యావరణ వేత్త, చిప్కో ఉద్యమకారుడు...

సుందర్‌లాల్ బహుగుణ 1927 జనవరి 9 న ఉత్తరాఖండ్ లోని తెహ్రీ సమీపంలో ఉన్న మరోడా గ్రామంలో జన్మించారు. ఆయన గాంధేయవాది, ఉద్యమకారుడు, పర్యావరణవేత్త. ప్రధానంగా చిప్కో ఉద్యమానికి నాయకత్వం వహించారు. చెట్టు,



పర్యావరణం, మానవ సమాజం అంటూ అందరికీ అర్థమయ్యే రీతిలో "చిప్కో ఉద్యమాన్ని" చేపట్టి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు."చిప్కో" అనే పదం హిందీ నుంచి వచ్చింది. దీని అర్థం అతుక్కు పోవడం లేదా ఆలింగనం చేసుకోవడం. ప్రజల హక్కులను అటవీ సంపదను పరిరక్షించి, దానికి శాస్త్రీయంగా కొత్త రచన చేయడమే చిప్కో ఉద్యమ లక్ష్యం.

చిప్కో ఉద్యమం అటవీ సంరక్షణ ఉద్యమం. 1973లో చమోలి జిల్లా (ఉత్తరాఖండ్) లోని గోపేశ్వర్‌లో 300 వృక్షాలను నరికేందుకు ఉత్తరప్రదేశ్ అటవీశాఖ (అప్పట్లో ఈ ప్రాంతం ఉత్తరప్రదేశ్లో భాగం) సైమన్ కంపెనీకి అనుమతిచ్చింది. దీనికి ఆ గ్రామ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

ఒక్కొక్కరూ ఒక్కో చెట్టును ఆలింగనం చేసుకొని చెట్లను నరకాలనుకుంటే వాటితోపాటు మమ్మల్నీ నరకండి అని హెచ్చరించారు. దీంతో చిప్కో ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమాన్ని ఉత్తరాఖండ్ అడవుల్లో నివసించే గిరిజనులు (ముఖ్యంగా బిష్ణోయ్ తెగ మహిళలు) ఆ ప్రాంతంలోని అడవులను (నరికివేయకుండా) కాపాడు కోవడానికి చేపట్టారు. తొలుతచారిత్రకంగా, తాత్వికంగా, గాంధేయ సత్యాగ్రహ విధానాల్లో వృక్షాలను రక్షించే ఉద్యమంగా ప్రారంభమై తర్వాత ఆర్థిక ఉద్యమంగా మారి చివరకు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంగా రూపు దిద్దుకుంది. ఈ ఉద్యమాన్ని అడవి సత్యాగ్రహం అని కూడా అంటారు. బ్రిటిషర్లు రూపొందించిన అటవీ చట్టం –1927 వల్ల పల్లె ప్రజల హక్కులకు భంగం వాటిల్లడం, గ్రామీణులు జీవనోపాధి కోల్పోవడం, అడవులను వాణిజ్యా వసరాల కోసం విపరీతంగా కొల్లగొట్టడంతో ఈ ఉద్యమం దేశమంతా వ్యాపించింది.

బహుగుణ దేశ స్వాతంత్రంకు ముందు ముందు వలస రాజ్యాల పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించారు. అతను తన జీవితంలో గాంధేయ సూత్రాలను అవలంబించారు. అతను వివాహానంతరం గ్రామీణ ప్రజల మధ్య నివసించా లనీ, గ్రామంలో ఆశ్రమం ఏర్పాటు చేయాలనే షరతుతో విమ్లాను వివాహం చేసుకున్నారు.

జాతిపిత గాంధీ స్ఫూర్తితో, ఉద్యమంలో భాగంగా సుందర్‌లాల్ బహుగుణ 1981–83 మధ్య కాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో అడవులు, కొండల గుండా దాదాపు 500 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీని కలిసి హిమాలయ ప్రాంతాల్లో చెట్ల నరికివేతను నిషేధించాలని కోరారు. ఫలితంగా అక్కడ 15 ఏళ్ల పాటు చెట్ల నరికివేతను నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం చేసింది. దీంతో ఈ ఉద్యమం ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలిచింది.

ప్రారంభంలో ఆయన అంటరాని తనానికి వ్యతిరే కంగా పోరాడారు. తరువాత 1965 నుండి 1970 వరకు తన మద్యపాన వ్యతిరేక ఉద్యమాన్ని గిరిజన మహిళలతో కలసి చేపట్టారు. ప్రజలతో కలసి పెద్ద ఆనకట్టలకు వ్యతిరేకంగా పర్యావరణ సమస్యలపై ఉద్యమాలను చేపట్టడం ప్రారంభించారు. వృక్షాలే కాదు, అంతరించిపోతున్న జంతు, పక్షి జాతుల పరిరక్షణ కోసం నిరంతరం పరితపించే వారు.

సుందర్ లాల్ 1970 లలో చిప్కో ఉద్యమంలో సభ్యుడిగా, తరువాత 1980 ల నుండి 2004 ప్రారంభం వరకు టెహ్రీ ఆనకట్ట వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించారు. తెహ్రీ ఆనకట్ట వ్యతిరేకంగా సత్యాగ్రహ పద్ధతులతో భగీరథి నది ఒడ్డున నిరాహార దీక్షలు చేశారు. ఆనకట్ట పర్యావరణ ప్రభావాలపై సమీక్ష కమిటీని నియమిస్తామని అప్పటి ప్రధాని పివి నరసింహారావు ఇచ్చిన హామీ మేరకు 1995 లో అతను చేపట్టిన 45 రోజుల పాటు ఉపవాస కార్యక్రమాన్ని నిలిపి వేశారు. తరువాత ప్రధాన మంత్రి హెచ్.డి.దేవేగౌడ పదవీ కాలంలో రాజ్ ఘాట్ లోని గాంధీ సమాధి వద్ద 74 రోజులు ఉపవాస దీక్ష కొనసాగింది.

1987లో రట్ లైవ్‌లీ హుడ్ పురస్కారం (చిప్కో ఉద్యమం), 1986లో నిర్మాణాత్మక పనికి జమ్నాలాల్ బజాజ్ అవార్డు, 1989లో డాక్టర్ ఆఫ్ సోషల్ సైన్సెస్, గౌరవ డిగ్రీని ఐఐటి రూర్కీ ప్రదానం, 2009లో పర్యావరణ పరిరక్షణకు భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు పొందారు. 1981లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసింది. అయితే ఆయన దానిని తిరస్కరించారు..


94ఏళ్ళ సుందర్‌లాల్ బహుగుణ కోవిడ్19 తో రిషికేశ్‌లోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ, 2021 మే 21న శుక్రవారం తుదిశ్వాస విడిచారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# ఆచరణకు నోచుకోని నూతన విద్యావిధానం!

విద్యార్థులు సమగ్ర వికాసం పొందేలా కస్తూరి రంగన్ కమిటీ విడుదల చేసిన జాతీయ విద్యా విధానం నివేదిక అనేక తర్జనభర్జనల మధ్య కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల్లో ముఖ్యంగా విద్యాహక్కు చట్టాన్ని మూడు నుంచి 18 ఏండ్ల వరకు విస్తరించాలనే సిఫారసు, ప్రీ ప్రైమరీ విద్య, టీచర్ ఎడ్యుకేషన్లను బలోపేతం చేయాలనడం, సెకండరీ విద్యలో కోచింగ్ ప్రభావాన్ని, పరీక్షల ప్రభావాన్ని తగ్గించే ఆలోచనలు, కరిక్యులర్, కో కరిక్యులర్ విభజనను తొలగించడం, వొకేషనల్ విద్యతో సమైక్యపరచడం, సైంటిఫిక్ టెంపర్‌ను పెంచాలనే సిఫార్సులు, ఉన్నత విద్యలో లిబరల్ ఆర్ట్ కోర్సులకు ప్రాధాన్యం, ప్రైవేట్ సంస్థలు తమ సంస్థల పేర్లలో పబ్లిక్ ఆపదాన్ని వాడకూడదని సూచన, మానవ వనరుల అభివృద్ధి



శాఖ ను విద్యాశాఖగా మార్చాలనే సూచన, విద్యకు బడ్జెట్ పెంపు, విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తి గురించిన ప్రతిపాదనలు చూసినప్పుడు నివేదిక అమలుకు సాధ్యం అవుతుందా? అనే భావన కలిగింది. ఈ నూతన విద్యా విధానం 2020 సంబంధించి వెలువడిన డ్రాఫ్టును అందరికంటే ముందుగా బిజెపి మార్గదర్శక సంస్థ ఆర్ఎస్ఎస్ ఘనంగా స్వాగతించింది. నూతన జాతీయ విద్యా విధానంలో సగానికి పైగా మా సలహాలతో తయారు చేసినవేనని ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలైన భారతీయ శిక్షన్ మండల్ భారతీయ భాషా మంచ్ నిర్మొహమాటం లేకుండా ప్రకటించాయి. విద్యా విధానం పై పార్లమెంట్‌లో చర్చ జరిగిన తర్వాతనే ఆమోదం తెలిపాయి. కోవిడ్ సంక్షోభంలో సతమతమవుతున్న సమయాన్ని ఇలాంటి కీలక 2020 నూతన విద్యా విధానం పార్లమెంట్‌లో చర్చ లేకుండా ఆమోదింపచేసింది. పరిమాణాత్మక విద్య కంటే ప్రభుత్వ విద్య నాణ్యతపై ఎక్కువగాదృష్టి కేంద్రీకరించింది. అయితే ప్రభుత్వం విద్య పరిమాణాత్మక దృక్పథాన్ని దెబ్బతీస్తుందనే భావం నెలకొంది. స్వాతంత్ర్యానంతరం అందరికీ సమానంగా విద్యావకాశాలను, వాటి ఫలితాలను అందజేయడంలో పాలక పక్షాలు వైఫల్యం చెందాయి. అందరికీ విద్య ను ప్రభుత్వం కల్పించాలి,

అలాంటిది రాజ్యాంగ నిర్దేశిత బాధ్యత నుంచి ప్రభుత్వాలు క్రమంగా సంపన్న వర్గాల ప్రభావం పడడం వలన ప్రైవేట్ భాగస్వామ్యం పెరిగిపోయింది. విద్యను వ్యాపార కేంద్రాలుగా మార్చి అందని ద్రాక్షగా చేసినాయి. కులాల ప్రాతినిధ్యం పెరగడంతో ఫలితాల్లో వివక్ష జరిగింది. భారత దేశంలో విద్యను ప్రోత్సహించడానికి, నియంత్రించడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు మొట్ట మొదటగా 1968లో ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ, రెండవది 1986లో ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హయాంలో పార్లమెంట్‌లో చర్చ, విపక్షాల సూచనలు పాటించి అమలు చేసింది. నరేంద్ర మోడీ ప్రధానిగా 2020 జాతీయ విద్యా విధానం సమకాలీన పరిస్థితులకు అనుకూలంగా ఉన్నా ఆచరణకు నోచుకోని విధంగా ఉన్నాయని, విద్య కార్పొరేట్ వ్యాపార అనుకూలంగా, విద్య ప్రైవేటీకరణ చేసేందుకు రూపొందించినట్లు స్పష్టం అవుతుంది. ఒక పక్క కాషాయీకరణ, ప్రైవేటీకరణ వలన ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మైనారిటీ, వికలాంగులకు సామాజిక న్యాయం అంశాన్ని విస్మరించిందనే భావం నెలకొంది. 34 ఏండ్ల తర్వాత ఆమోదం తెల్పిన విద్యావిధానంలోని లోపాలను సవరించేదిగా లేదనే విమర్శ ఉంది. మానవ వనరుల మంత్రిత్వశాఖ పేరును కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖగా మార్చినంత మాత్రా న జాతీయ విద్యా విధాన ముసాయిదా లోపాలను సరిదిద్దుకుంటాయంటే పొరపాటే. ఒకటే దేశం, ఒకటే జాతి అంటూ బిజెపి చేస్తున్న ప్రచారానికి, ప్రయత్నాలకు అనుగుణంగానే ఈ విద్యా విధానం అనేది నిర్వివాదాంశం.

# అండమాన్, నికోబార్ దీవులను తాకిన నైరుతి

### భారత వాతావరణశాఖ కీలక సమాచారం



**న్యూఢిల్లీ,మే20(ప్రజా మంటలు):** ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక ఆలస్యమవుతుందని వార్తలు వస్తున్న తరుణంలో భారత వాతావరణశాఖ కీలక సమాచారం ఇచ్చింది. బంగాళాఖాతానికి ఈశాన్యాన ఉన్న అండమాన్, నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాలను నైరుతి రుతుపవనాలు శుక్రవారం నతాకినట్టు పేర్కొంది. ప్రతియేటా మే 18–19 తేదీల్లో ఈ పక్రియ జరుగుతుందని, ఇప్పుడు కూడా సమయానికి తగ్గట్టుగానే నైరుతి రుతుపవనాలు కదులుతున్నాయని స్పష్టం చేసింది. ఇక మే 22 నాటికి నైరుతి రుతుపనాలు మొత్తం అండమాన్ నికోబార్ దీవులను కప్పేస్తాయని ఐఎండీ వెల్లడించింది. సాధారణంగా మే 18న రుతుపనాలు అండమాన్ దీవులను చేరుకుంటాయి. ఇప్పుడూ అదే జరిగింది. అంటే రుతపనాల కదలిక సాధారణంగానే ఉంది. మరో 3–4 రోజుల్లో రుతుపవనాలు అండమాన్ను పూర్తిగా కప్పేయవచ్చు అని ఐఎండీ పేర్కొంది.

సాధారణంగా.. జూన్ 1 నాటికి నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయి. గతేడాది మే 29నే రాష్ట్రంలోకి ప్రవేశించాయి. 2020లో జూన్ 1, 2019లో జూన్ 8న రుతుపవనాలు కేరళకు చేరాయి. 2018లో మే 29నే తాకాయి. ఇక ఈ ఏడాది.. జూన్ 4న నైరుతి రుతుపనాలు కేరళలోకి ప్రవేశిస్తాయని అంచనాలు ఉన్నాయి. కాగా ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఈ ఏడాది.. దేశంపై ఎల్–నీనో ప్రభావం ఉంటుందని సర్వత్రా ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రుతుపవనాల కదలికలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ రంగానికి రుతుపనాలు చాలా కీలకం. ఒక్క మాటలో చెప్పాలంటే.. వర్షాలు బాగా కురిస్తే ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంది. వర్షాలు పడకపోతే ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

ఒానున్న రెండు రోజుల్లో ఈశాన్య భారతంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఐఎండీ వెల్లడించింది. అసోం, మేఘాలయలోని కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు పడొొచ్చని పేర్కొంది. నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలో వర్షాలు కురవచ్చని స్పష్టం చేసింది. ఐఎండీ ప్రకారం.. పశ్చిమ్ బెంగాల్లోని హిమాలయ ప్రాంతాల్లో ఈ నెల 22, 23 తేదీల్లో భారీ వర్షాలు పడతాయి. పశ్చిమ్ బెంగాల్లోని గంగా నది తీర ప్రాంతం, ఒడిశాలో వర్షాలు పడతాయి. ఛత్తీస్ గఢ్ లో మరో 5 రోజుల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది.

# వివేకా హత్య కేసులో నాటకీయాలు

### ఎంపి అవినాశ్‌కు సిబిఐ మరోమారు నోటీసులు

### 22న ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని ఆదేశం





**హైదరాబాద్,మే20(ప్రజా మంటలు):** వివేకానంద రెడ్డి హత్య కేసుపై సీబీఐ దర్యాప్తులో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22న ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశాలిచ్చింది. ఈనెల 19న ఉదయం 11 గంటలకు తమ ఎదుట ఎట్టిపరిస్థితుల్లోనూ హాజరుకావాలని సీబీఐ నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నుంచి పులివెందుల బయలుదేరిన అవినాశ్‌రెడ్డికి మార్గమధ్యంలోనే ఆయన వాట్సాప్‌కు సీబీఐ నోటీస్‌లు అందాయి. శుక్రవారం ఉదయం 11 గంటలు...వివేకా హత్య కేసులో ఎంపీ అవినాశ్ రెడ్డి తప్పనిసరిగా సీబీఐముందు విచారణకు హాజరు కావాల్సిన సమయం. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి ఆయన బయలుదేరారు. కానీ... మధ్యలోనే రూటు మారింది.

ఆయన కాన్వాయ్ జాతీయ రహదారివైపు మళ్లింది. ఆయన లాయర్లు మాత్రమే సీబీఐ కార్యాలయానికి వెళ్లారు. అవినాశ్ రెడ్డి విచారణకు హాజరయ్యే పరిస్థితి లేదని అధికారులకు వివరించారు. ఆయన తల్లి ఆరోగ్యం బాగోలేకపోవడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారని, అత్యవసరంగా వెళ్లాల్సి ఉన్నందున విచారణకు హాజరుకాలేకపోతు న్నారని లిఖితపూర్వకంగా సీబీఐ అధికారులకు సమాచారం అందిం చారు. ఊహించని పరిణామంతో సీబీఐ అధికారులు విస్తుపోయారు. నాలుగు రోజుల కిందటే ఆయన విచారణకు రావాల్సి ఉంది. కానీ... 'ఇంత ఆకస్మికంగా పిలిస్తే రాలేను. ముందస్తు కార్యక్రమాలున్నాయి' అని తెలిపారు. దీంతో శుక్రవారం తప్పనిసరిగా రావాలని అప్పుడే సీబీఐ అధికారులు చెప్పారు. అవినాశ్‌ను అవసరమైతే అరెస్టు కూడా చేస్తామని సీబీఐ ఇదివరకే స్పష్టం చేసిన తరుణంలో ఉత్కంఠ కూడా పెరిగింది. కానీ... తల్లి అనారోగ్యానికి గురి కావడంతో విచారణకు రాలేకపోతున్నానని ఆయన సమాచారం పంపారు. ఇంతలోనే మళ్లీ సీబీఐ నోటీసులివ్వడంతో ఉత్కంఠ నెలకొంది.

# సుందర్ పిచాయ్ ఇల్లు అమ్మకం

### కొనుగోలు చేసిన తమిళ నిర్మాత

### భావోద్వేగానికి గురైన తండ్రి రేగునాథ పిచాయ్



**చెన్నై,మే20(ప్రజా మంటలు):** గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తన ఇంటిని అమ్ముకున్నాడు. చెన్నైలోని సుందర్ పిచాయ్ ఇంటిని తమిళ సినీ నటుడు, నిర్మాతసి మణికందన్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. చెన్నై లోని అశోక్ నగర్‌లో సుందర్ పిచాయ్ కు ఇల్లు ఉంది. అయితే ప్రస్తుతం ఈ ఇంటిలో ఎవరూ నివసించడం లేదు. దీన్ని అమ్మాలని సుందర్ పించాయ్ తల్లిదండ్రులు లక్ష్మి, రేగునాథ పిచాయ్ నిర్ణయించారు. సుందర్ పిచాయ్ పుట్టి పెరిగిన ఈ ఇల్లు అమ్మకానికి ఉందని తెలిసిన మణికందన్ వెంటనే దాన్ని కొనేందుకు ముందుకు వచ్చారు. సుందర్ తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి.. ఆ ఇంటిని తన సొంతం చేసుకు న్నారు. చెన్నైలో సుందర్ పిచాయ్ పుట్టిన పెరిగిన ఇంటి స్థలాన్ని ఆయన తండ్రి రేగునాథ పిచాయ్ అమ్మేశారు. ఈ సమయంలో పిచాయ్ తండ్రి భావోద్వేగంతో కన్నీటి పర్యంతం అయ్యారని నిర్మాత మణికందన్ తెలిపారు. సుందర్ తండ్రి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గంటల తరబడి వేచి ఉన్నారని....స్థలం పత్రాలు ఇవ్వడానికి అన్ని పన్నులు చెల్లించారని మణికందన్ చెప్పారు. ఇది తమ మొదటి ఆస్తి కావడంతో స్థలం పత్రాలను అందజేసేటప్పుడు సుందర్ తండ్రి భావోద్వేగంతో కంటతడి పెట్టారని తెలిపారు. పాత ఇల్లు కావడంతో దాన్ని కూల్చేందుకు అయ్యే ఖర్చులను కూడా సుందర్ తండ్రే భరించారన్నారు. చెన్నైలో పుట్టి పెరిగిన సుందర్ పిచాయ్ భారత దేశాన్ని గర్వించేలా ఎదిగారని మణికందన్ కొనియాడారు. అందుకే ఆయన నివసించిన ఇల్లు స్థలాన్ని కొనాలని నిర్ణయించుకున్నాని చెప్పారు. ఇది తన జీవితంలో గర్వించ దగ్గ విషయమన్నారు.

స్థలం కొనుగోలు జరుగుతున్న సమయంలో సుందర్ పిచాయ్ తల్లిదండ్రుల మర్యాద, ప్రవర్తన తనను ఎంతో కదిలించిందన్నారు. సుందర్ తల్లి అయితే తనకు స్వయంగా ఫిల్టర్ కాఫీ చేసి ఇచ్చారని చెప్పారు. వారి వ్యవహార శైలి చూసి ఆశ్చర్యపోయానని వెల్లడించారు. సుందర్ పిచాయ్ చెన్నై ఆశోక్ నగర్లో పుట్టిపెరిగారు. .అతనికి 20 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఈ ఇంటిలోనే ఉన్నాడు. అయితే 1989లో ఐఐటీ ఖరగ్‌పుర్‌లో ఉన్నత చదువుల కోసం వెళ్లారు. అక్కడ మెటలర్జికల్ ఇంజనీరింగ్ చేశారు. 2022 డిసెంబర్‌లో సుందర్ పిచాయ్ చెన్నైకి వచ్చినప్పుడు ఈ ఇంటిని సందర్శించారు. సెక్యూరిటీ గార్డులకు ఇంటి ఫర్నీచర్, ఇతర వస్తువులను అందజేశారు. కొంత డబ్బును కూడా ఇచ్చారు. అంతేకాకుండా తన ఇంటి బాల్కనీలో నిల్చొని ఫోటోలు కూడా తీసుకున్నారు.

# రెండువేల నోట్ల రద్దు తిరోగమన చర్య

### పేదలకు ఇబ్బంది కలిగేలా మోడీ చర్యలు : మండిపడ్డ మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట,మే20(ప్రజా మంటలు):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీసే కుట్రలో భాగంగానే రూ.2 వేల నోట్లను రద్దుచేసిం దని మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు. రూ.2 వేల నోట్ల రద్దు మోదీ ప్రభుత్వ తిరోగమన చర్య అని, ఇది దేశాభివృద్ధి దోహదపడేది కాదని విమర్శించారు. పెద్ద నోట్లు ఎందుకు రద్దుచేశారో, నల్లధనం ఎంత వెలికితీశారనేది ప్రజలకు ఇప్పటికీ తెలియదన్నారు. దీనిపై ఎందుకు వివరణ ఇవ్వడం లేదన్నారు. రూ.2 వేల నోట్ల రద్దుతో దేశంలో పేద రికం ప్రబలే అవకాశం ఉందని చెప్పారు. సూర్యాపేటలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రజల కోసం కాకుండా కొంత మంది వ్యక్తుల కోసమే పరిపాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను పేదరికంలో ఉంచాలనే ఫ్యూడల్ ఆలోచనలలో భాగం గానే రూ.2 వేల నోట్లను రద్దు చేశారని వెల్లడించారు. పెద్దనోట్ల ఉప సంహరణతో లాభం ఉంటే ఎందుకు ప్రచారం చేయడంలేదని ప్రశ్నిం చారు. రేషన్ దుకాణంలో ప్రధాని ఫొటో లేకుంటే గగ్గోలుపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి.. నోట్ల రద్దుపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. రిజర్వ్ బ్యాంకును ముందు పెట్టి ప్రజల కళ్లుగప్పుతున్నారని విమర్శిం చారు. బీజేపీ పతనానికి, నోట్ల రద్దుకు అంతర్గతంగా దాగిఉన్న రహస్య అజెండా ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపయోగంలేని రూ.2 వేల నోటును ఎందుకు తీసుకొచ్చారు, ఇప్పుడెందుకు రద్దు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెట్టుబడిదారుల రహస్య అజెండాలో భాగమే రూ.2వేల నోట్ల రద్దని ఆరోపించారు. విజన్ ఉన్న నాయకుడిగా సీఎం కేసీఆర్‌కు పేరుందని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణా ఆకాంక్షలు నెరవేర్చిన విధానం దేశ ప్రజలను ఆకర్షిస్తుందని అందుకే మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు ఆదరణ వస్తున్నదని చెప్పారు. మహారాష్ట్రలో గులాబీ పార్టీ ప్రభంజనం మొదలైందని.. ఢిల్లీ వరకు ఇదే కొనసాగుం తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలోపు దేశావ్యాప్తంగా బలోపేతమ అవుతామని స్పష్టం చేశారు. దేశంలో బీఆర్ఎస్ ప్రధాన పార్టీగా ఆవిర్భవిస్తుందన్నారు.

## రైతు ప్రభుత్వం అంటే..

# ఆత్మహత్యలా..?

### ఇక్కడ దాష్టీకం..మహారాష్ట్రలో గప్పాలా

### కెసిఆర్ తీరుపై మండిపడ్డ షర్మిల



**హైదరాబాద్,మే20(ప్రజా మంటలు):** తెలంగాణలో రైతు సమాధులపై దాష్టీక పాలన నడుపుతున్న కేసీఆర్.. ఇప్పుడు మహారాష్ట్ర రైతులను ముంచే పనిలో పడ్డారని వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో బుడ్డ దొరలకు, జమీందార్లకు, ఉద్యమ ద్రోహులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి.. మహారాష్ట్రలో మాత్రం రైతులు అసెంబ్లీకి పోవాలంటూ గప్పాలు కొడుతుండు పెద్ద దొర అంటూ దుయ్యబట్టారు. మీరు చెప్పే తెలంగాణ మోడల్ అంటే.. తొమ్మిదేండ్లలో 9 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమా?.. పంట బీమా ఇవ్వక పోవడమా?.. పంట నష్టం జరిగితే మాట ఇచ్చి పరిహారం ఎగ్గొట్టడమా?... రాయితీ ఎరువులు, విత్తనాలు ఎత్తేయడమా?.. బడా బాబులకు రూ.వేల కోట్ల రైతుబంధు దోచిపెట్టడమా?.. ప్రాజెక్టుల పేరుతో రూ.లక్షల కోట్లు దోచుకో వడమా?... కనీస కనికరం లేకుండా రైతుల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమా?.. అసైన్డ్ భూములను సైతం లాక్కొని రైతును రోడ్డునపడేయడమా?.. కౌలు రైతు.. రైతే కాదని చెప్పడమా?.. వరి వేస్తే ఉరేనని రైతులను బెదిరించడమా?.. కేసీఆర్‌కు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, నీది నిజంగానే కిసాన్ సర్కార్ అయితే.. రుణమాఫీ చేయనందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 చోట్ల రైతులకే టికెట్లు ఇవ్వాలి. దళిత రైతును ముఖ్యమంత్రి చేసి, ఇతర రైతులను మంత్రులను చేయాలి. మాట ఇస్తే.. తలనరుక్కునే ముఖ్యమంత్రికి ఈ దమ్ముందా?అంటూ షర్మిల సవాల్ విసిరారు.

# టైట్లర్‌పై చార్జిషీట్



**న్యూఢిల్లీ, మే 20:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లలో నిందితుడిగా కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్‌పై సీబీఐ శనివారం ఢిల్లీ రౌస్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో తాజా ఆధారాలు లభ్యం కావడంతో ఆయన పేరును చార్జిషీట్‌లో చేర్చారు. ఢిల్లీలోని పూల్ బంగాష్ ప్రాంతంలోని గురుద్వార సమీపంలో నవంబర్ 1, 1984లో జరిగిన అల్లర్లలో ఒక మూకను టైట్లర్ రెచ్చగొట్టారని ఆరోపణలు వచ్చాయి.



## కార్పొరేట్‌కు ధీటుగా

# ప్రభుత్వాసుపత్రులు

### బస్తీ దవాఖాన ప్రారంభంలో మంత్రి తలసాని

**హైదరాబాద్,మే20(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ కమ్యునిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుండె , కిడ్నీ , మోకాళ్ల చిప్పల మార్పిడి వంటి అత్యంత ఖరీదైన చికిత్సలు ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో ఎంఆర్ఐ, సిటీ స్కాన్ లు, క్యాత్ ల్యాబ్ వంటి అత్యాధునిక వైద్య పరికరాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. వైద్యం కోసం పేదలు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు బస్తీ దవాఖాన లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటి వరకు 350 బస్తీ దవాఖాన ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 153 బస్తీ దవాఖానాలు పని చేస్తుండగా, నూతనంగా మరో 14 మంజూర య్యారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత యాదవ్, డాక్టర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో తెలంగాణ నంబర్ వన్

### కూలీలను పరామర్శించిన ఎర్రబెల్లి

**జనగామ,మే20(ప్రజా మంటలు):** ఉపాధి హామీ పథకం అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. శనివారం నియోజక



వర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడానికి వెళుతూ కొడకండ్ల మండలం రామన్న గూడెం వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలకు పాదులు తవ్వుతూ, పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఉపాధి హామీ కూలీలతో మంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎండాకాలంలో ఉపాధి హామీ పనులపై ఆరా తీశారు.

ఎండలు మండుతున్న సమయంలో పనులు చేయవద్దని ఉదయం, సాయంత్రం మాత్రమే పని చేయాలని కూలీలకు సూచించారు. నియోజకవర్గంలో కూలీలకు పనులు కల్పిస్తూ ఉపాధి అందేలాగా చూడటమే ఉపాధి హామీ పథకం లక్ష్యమని వివరించారు. మండుటెండల్లో పనిచేయవద్దని, అనారోగ్యానికి గురి కావద్దని కోరారు. కూలీలకు అన్ని సదుపాయాలు సజావుగా అందించాలని మంత్రి సంబంధిత ఉద్యోగులను అదేశించారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దు... మహాప్రభో

### సిఎం కెసిఆర్‌కు పాశీగామ, స్థభంపల్లి వాసుల వినతి

**జగిత్యాల,మే20(ప్రజా మంటలు):** ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దు... ప్రాణాలే ముద్దు అంటూ జువ్వాడితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి విన్నవిస్తూ పోస్ట్ కార్డులతో ప్రజలు నిరసన చేపట్టారు. జిల్లాలోని పాశీగామ, స్థభంపల్లి గ్రామస్తులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్ట్ కార్డులు రాశారు. జనావాసాల్లో ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టొద్దంటూ పోస్ట్ కార్డుల ద్వారా నిరసన తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో పాశీగామ, స్థభంపల్లి గ్రామస్తులు వెల్గటూర్‌లోని అంబేద్కర్ కూడలి వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. సీఎం కేసీఆర్కు పాశీగామ,స్థభంపల్లి గ్రామస్తులు, ధర్మపురి ఆలయ మాజీ చైర్మెన్ జువ్వాడి కృష్ణారావు దండం పెట్టారు. రెండు చేతులు జోడించి సీఎం కేసీఆర్‌కు దండం పెట్టి వేడుకుంటూ...ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. గాలి,నీరు,ఆరోగ్య సమ స్యలు తెచ్చిపెట్టే ఫ్యాక్టరీ కట్టవద్దని కోరారు. ఇథనాల్ పోరాటంలో రెండు గ్రామాల్లోని వ్యక్తులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బలవంతంగా ఫ్యాక్టరీని కట్టాలని చూస్తే ప్రాణాలు అడ్డుపెట్టయినా సరే.. ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డు కుంటామని హెచ్చరించారు.

# కొబ్బరి చెట్టుపై పిడుగుపాటుకు మంటలు

### జగిత్యాలలో ఈదురుగాలుల వర్ష బీభత్సం

**జగిత్యాల,మే20(ప్రజా మంటలు):** నిన్నటి వరకు ఎండలూ.మళ్లీ వర్షాలు..రాష్ట్రంలో వాతావరణం జనాలను అతలాకుతలం చేస్తోంది. ఎండల ధాటికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని..వాన వల్ల కాస్త ఉపశమనం పొందుతున్నారు అనుకుంటే ఈదురుగాలులు, ఉరుములు, పిడుగుల వాన జనాలను బెంబేలెత్తించింది. జగిత్యాల జిల్లాలో భారీ గాలులతో కూడిన వాన కురిసింది. ఓ గ్రామంలో ఉరుములు మెరుపుల వాన బీభత్సం సృష్టించింది. కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలో



కొబ్బరి చెట్టు పై పిడుగు పడింది. దీంతో చెట్టుపై మంటలు చెలరేగాయి. మంటల ధాటికి కొబ్బరి మట్టలు కింద పడిపోయాయి. మంటలు చెట్టుపై వ్యాపించాయి. మంటల్లో పచ్చికొబ్బరికాయలు కాలిపోయాయి. కొబ్బరి చెట్టుపై మంటలు చూసి గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. అయితే పిడుగు పడ్డ సమయంలో చుట్టూ ఎవరూ లేకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. పిడుగుపడి దగ్ధమవుతున్న చెట్టు దృశ్యాలను ఓ వ్యక్తి తన సెల్ ఫోన్ లో వీడియో తీశాడు. ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ అయింది.



## చేసిన సేవలే ఉద్యోగులకు
# గుర్తింపును ఇస్తాయి

### గాంధీ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా. కృష్ణ మోహన్

**సికింద్రాబాద్ మే 20 (ప్రజామంటలు):** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు వృత్తి నిబద్ధతతో చేసిన సేవలు వారికి గుర్తింపునిస్తాయని గాంధీ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో జరిగిన టీ.ఎన్.జీ.వో యూనిట్ ప్రెసిడెంట్, సీనియర్ అసిస్టెంట్ రంగినేటి భాస్కర్ రావు 48 వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ లో నిర్వహించిన వేడుకల్లో భాస్కర్ రావు కేకు కట్ చేయగా, ఆయనకు కాలేజీ ప్రొఫెసర్లు, అధికారులు, తోటి ఉద్యోగ సిబ్బంది బర్త్ డే గ్రీటింగ్స్ చెప్పారు. భాస్కర్ రావు మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో భాస్కర్ రావు చేసిన కృషిని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో కాలేజీ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మలత, ఆఫీస్ సూపరింటెండెంట్స్ ప్రభుసింగ్, శోభ, ఉద్యోగ సిబ్బంది ఉమా మహేశ్వర్, శ్రీనివాసులు, లక్ష్మణ్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజు జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

**జనగామ మే 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం, మీదికొండ, తాటికొండ, జీట్టేగూడెం, గండిరామారం, గ్రామాల్లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోడల్ అధికారి (జాయింట్ సెక్రెటరీ), మాణిక్ రాజ్, అమృత్ సరోవర్ పథకంలో భాగంగా జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలను శనివారం పరిశీలించారు. గండిరామారం రిజర్వాయర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర జల శక్తి



అభియాన్ ద్వారా నీటి వనరుల సేకరణ, వాటర్ మేనేజ్మెంట్ సిస్టం, వాటర్ సంబంధిత పంటలు దాని ద్వారా ఉపయోగపడే అంశాలను ప్రజలకు చేరవేయాలని తద్వారా రైతుల వ్యవసాయం కోసం, పశువులకు అవసరాలకు భూగర్భ జలాలు అందుతయాని అన్నారు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రవేశపెట్టిన పథకాల అమలులో సంతృప్తి కరంగా ప్రజలకు సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి రామిరెడ్డి, ఏస్.ఈ సుధీర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు,
# ప్రధాన కార్యదర్శులకు సన్మానం

**జగిత్యాల మే 20 (ప్రజామంటలు):** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా రెండవ పర్యాయం ఎన్నికైన మామిళ్ల రాజేందర్ ని మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మారం జగదీశ్వర్ ని హైదరాబాద్ నాంపల్లి లోని టీఎన్జీవో కేంద్ర సంఘ భవనంలో జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు భోగ శశిధర్ మరియు



జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ మరియు ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం ఎప్పుడూ ఉద్యోగుల శ్రేయస్సు కోసం పని చేస్తున్నదని, పి.ఆర్.సి, డిఎ, సాధారణ బదిలీలు మరియు పెండింగ్ లో ఉన్న సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు మరియు జిల్లా నాయకులు అమరేందర్ రెడ్డి, రవిచంద్ర, రవీందర్, ముదాం రవి, మహమూద్, మధుకర్, సురెందర్ పాల్గొన్నారు.

## పర్యావరణహిత జీవన శైలిపై
# అవగాహన కార్యక్రమం

**మహాదేవపూర్ మే 20 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పర్యావరణహిత




జీవనశైలి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు పర్యావరణం పై ప్రతి గ్రామ పౌరుడికి అవగాహన అవసరమని ఇల్లు పరిసరాలు పచ్చదనం పరిశుభ్రత తోనే ఆరోగ్యమని పర్యావరణానికి విరుద్ధంగా జీవన విధానాన్ని కొనసాగించడం వల్ల మానవ మనుగడకే ప్రమాదం అని ఇల్లు పరిసరాలు చెత్త వ్యర్థాలతో కాలుష్యం అవుతున్నాయని త్రాగే నీరు కాలుష్యం కాకుండా చూసుకోవాలని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీ రాణి బాయ్, జడ్పిటిసి గుడాల అరుణ, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన
# నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానం

**చిగురుమామిడి మే 20 (ప్రజామంటలు):** ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన నాయీబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం ప్రోత్సాహక ప్రతిభా పురస్కారాలు అందించి వారిని సన్మానం చేయడంతోపాటు వారిని కష్టపడి చదివిస్తున్న వారి తల్లిదండ్రులకు కూడ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.... నాయీ బ్రాహ్మణ విద్యార్థులలో ఉత్సాహం తీసుకొచ్చేందుకు ఈ ప్రోత్సాహ పురస్కారాలు అందజేయడం జరిగిందని. భవిష్యత్తులో వారు పాల్గొనే ప్రతి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించుకునే విధంగా వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో సంఘం నాయకుల ఆధ్వర్యంలో సన్మానం చేసి ప్రతిభ పురస్కారాలతో వారిని ప్రోత్సహించడం జరిగిందని వారు అన్నారు. అదేవిధంగా వారిని కష్టపడి చదివించిన వారి తల్లిదండ్రులకు కూడా సన్మానించు కోవడం జరిగిందని విద్యార్థులు జీవితంలో మెరుగైన ఫలితాలు సాధించాలని రిటైర్డ్ అధికారులతో ప్రధాన ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి అధికారులతో వారికి ఒక అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో వారికి భవిష్యత్తులో ఎక్కడ కూడా నిరుత్సాహ పడద్దని వారికి అన్ని రకాలుగా ఈ నాయీబ్రాహ్మణ సమాజం అండగా ఉంటుందని





అంది వచ్చిన అవకాశాలను అంది పుచ్చుకొని బావి పౌరులుగా ఎదిగే విధంగా వారు కృషి చేసి వారి మీద వారి తల్లిదండ్రుల పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టి వారి కలలను సహకారం చేయాలని విద్యార్థిని విద్యార్థులను కోరడం జరిగింది. తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పదోవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రథమంగా నిర్వహించడం జరిగిందని నాయీబ్రాహ్మణ కులస్తులు ఏరంగంలో రాణించిన, పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన వారిని ఈవిధంగానే గౌరవించుకోవడం తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక బాధ్యతగా భావిస్తుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమం ఈ విధంగానే ప్రతి సంవత్సరం కొనసాగుతుందని అందరు కూడా మంచి పట్టుదలతో చదువుకొని మంచి పేరు తీసుకొచ్చుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అవుదుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు శ్రీరాములు బాల సురేందర్, గర్శకుర్తి నర్సయ్య, మొల్లంకుల సంతోష్ కుమార్, గర్శకుర్తి శంకర్, దామెరపల్లి శంకరయ్య, అవుదుర్తి భాస్కర్, కొత్వాల అంజనేయులు, గర్శకుర్తి విద్యాసాగర్, కల్యాణం శ్రీనివాస్, గర్శకుర్తి రాజశేఖర్, అవదుత శ్రీనివాస్, రాచకొండ వినోద్, మొలంకుల కనకయ్య, శ్రీరాములు రమేష్, కొత్వాల అశోక్, గర్శకుర్తి రాజు, నడిగొట్టు శ్రీనివాస్, సమ్మెట శివ, జనగామ మల్లికార్జున్, ద్యాగం విజేయ్ కుమార్, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మే 22 నుంచి జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు

### క్రీడల విజయవంతానికై కమిటీల ఏర్పాటు

### డివైఎస్ఓ అశోక్ కుమార్

**హనుమకొండ మే 20 (ప్రజా మంటలు):** ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తించి ప్రోత్సహించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలో భాగంగా జిల్లాస్థాయి పోటీలను ఈ నెల 22 నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడలు, యువజన అధికారి జి.అశోక్ కుమార్ తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో మూడు రోజులపాటు జరిగే ఈ క్రీడోత్సవాల్లో జిల్లాలోని అన్ని మండలాల నుండి దాదాపు 1700 మంది హాజరు కానున్నట్లు చెప్పారు. ఈ పోటీల విజయవంతానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో కూడిన పలు నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రత్యేకించి భోజన నిర్వహణ, శానిటేషన్, మెడికల్, రిసెప్షన్, ప్రారంభ ముగింపు కార్యక్రమాల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు క్రీడల నిర్వహణ, ఎంపికల కమిటీలో సంబంధిత క్రీడా సంఘాల బాధ్యులు, కోచ్ లు, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులని భాగస్వాములు చేసినట్లు చెప్పారు. వేసవి నేపథ్యంలో క్రీడాకారులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా తేదీల్లో క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో పాల్గొనే అన్ని మండలాల క్రీడాకారులు సకాలంలో హాజరయ్యేలా సంబంధిత ఎంపీడీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. పోటీలను



వివాదాలకు తావు లేకుండా నిర్వహిస్తూ పారదర్శకంగా జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. వివిధ మండలాల నుండి వచ్చే క్రీడాకారులకు అసౌకర్యానికి గురి కాకుండా సంబంధిత క్రీడా మైదానాన్ని సులువుగా గుర్తించే వీలుగా ప్రధాన ద్వారం వద్ద సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రిసెప్షన్ కమిటీలో తొలుత ఆయా మండలాల కోచ్, మేనేజర్లు ఎంట్రీ ఫారం లు ఆధార్ కార్డు తో సమర్పించాలి. వివరాలు సరిగా ఉంటేనే ఆడేందుకు అనుమతించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు క్రీడలు ఉదయం 7 గంటలకే ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతీ రోజు వారి ప్రోగ్రాంలో భాగంగా మే 22న నిర్వహించే క్రీడలు కబడ్డీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, హ్యాండ్ వాల్, బాస్కెట్ బాల్, హాకీ ఆటలలో ఎంపిక జరుగుతుందని, 23న వ తేదీ న జరిగే క్రీడలు వాలీబాల్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, ఆర్చరీ, 24న నిర్వహించే క్రీడలు ఖో ఖో, ఫుట్ బాల్, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, షూటింగ్ , టేబుల్ టెన్నిస్ ఉంటాయని తెలిపారు. క్రీడాంశాల వారీగా బాల బాలికల విభాగంలో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

### 22న క్రీడల ప్రారంభోత్సవం

ఈనెల 22న ఉదయం జరిగే ఈ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మేయర్ జి. సుధారాణి, జిల్లాకు సంబంధించిన ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, జెడ్పి చైర్ పర్సన్‌లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇతర క్రీడా సంఘాల బాధ్యులు హాజరుకానునట్లు చెప్పారు.

# బొడ్రాయి పున: ప్రతిష్టాపనకు విరాళం అందించిన గాదె రఘునాథ్ రెడ్డి

**చిగురుమామిడి మే 20 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో వచ్చే నెలా 12,13,14, తేదీలలో శ్రీ లక్ష్మి - భూలక్ష్మి పునః ప్రతిష్టాపన పండుగ పురస్కరించుకొని శనివారం వివరాలు తెలుసుకున్న లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డి తనవంతు సహాయంగా 5,116 వేల రూపాయలు గ్రామ పాలకవర్గానికి గ్రామ కుల పెద్దలకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.... లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ బొడ్రాయిని ఆధునిక కాలంలో ఒకే రాయితో స్థాపితం చేసిన తర్వాత చూడడానికి మాత్రం మనకు పై భాగం లింగాకారంగా కనిపిస్తుంది. కానీ ఈ బొడ్రాయి మొత్తం పొడవును మూడు భాగాలుగా విభజించి ఒక్కోక్క భాగాన్ని ఒక్కో విశిష్టతతో చెక్కుతారు. క్రింది భాగం నాలుగు పలకలుగా చతురస్రంగా చెక్కుతారు. ఈ నాలుగు పలకలను బ్రహ్మ స్వరూపంగా భావిస్తారు, మధ్యభాగాన్ని ఎనమిది పలుకలుగా విష్ణువు ప్రతీకగా.. పై భాగాన్ని లింగాకారంగా చెక్కి శివ స్వరూపానికి ప్రతీకగా భావిస్తారు. గ్రామ పొలిమేరలలో ఎనిమిది దిక్కులకు ఎనిమిది మంది స్త్రీ మూర్తి దేవతలు ఆధిపత్యం వహిస్తూ ఉంటారు అని అదేవిధంగా గ్రామ పొలిమేరలను ఈ ఎనిమిది మంది దేవతలు అక్కచెల్లెళ్ళు గ్రామాన్ని రక్షిస్తూ ఉంటారు. ఈ ఎనిమిది మంది పొలిమేర దేవతలకు ఆధిదేవత శీతలాదేవి అమ్మవారు గ్రామ ఆధిపత్యం వహిస్తుంది. కాబట్టి బొడ్డు రాయి క్రింద శీతాలాదేవి అమ్మవారి యంత్రం స్థాపితం చేస్తారు. ఇలా ఈ బొడ్రాయి అంటే ఒక్క





విగ్రహమని కాదు. స్త్రీ, పురుష దేవతా స్వరూపమై, సమస్త దేవతల సమాహారంగా మారి, శక్తివంతమైన తేజస్సుతో గ్రామం మధ్య నుండి ఎనిమిది దిక్కులలో విస్తరించి ఎల్లప్పుడూ గ్రామానికి రక్షణగా నిలుస్తున్న దేవత అని బొడ్రాయి విశిష్టత గురించి చెప్పారు. కుల మతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమం చేసుకోవడం మంచి శుభ పరిణామం అని అభినందించారు. ఇదే విధంగా అన్ని గ్రామాలలో బొడ్రాయిని పున ప్రతిష్టాపన చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నిల వెంకటేష్, గ్రామ కుల సంఘాల పెద్దలు సింగిరెడ్డి రాజిరెడ్డి, రాజయ్య, వెంకటేశ్, కూన లింగం, శంకరయ్య, లింగయ్య, ఎల్లయ్య, మంద శ్రీనివాస్, అనిల్ యాదవ్, తిరుపతి, నారాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదివింది కంప్యూటర్ సైన్స్ ఎమ్మెస్సీ.. చేసేది చోరీలు

**హనుమకొండ మే 20 (ప్రజామంటలు):** ఉన్నత చదువులు చదివి చేడు వ్యసనాలకు అలవాటు పడి తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగ ను శనివారం సిసిఎస్ మరియు కేయూసి పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్ట్ చేసారు. నిందితుడి నుండి సూమారు 11 లక్షల 50 వేల రూపాయల విలువైన 192 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు మోటారు సైకిళ్ళు, ఒక సెల్ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డిసిపి మురళీధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. అరెస్టు చేసిన వ్యక్తి పేరు ఎర్రబోతుల సునీల్, తండ్రి పేరు బాబు, వయస్సు 24, మహబూబాద్ జిల్లా, గంగారం మండలం, పెద్దఎల్లాపూర్ చెందిన ఇతను ప్రస్తుతం జులై వాడ, హనుమకొండలో నివాసం వుంటున్నాడని తెలిపారు. నిందితుడు సునీల్ కాకతీయ విశ్వవిద్యాలయములో కంప్యూటర్ సైన్సు ఎమ్మెస్సీ పూర్తి చేసి ఆన్లైన్లో క్రికెట్తో పాటు ఇతర క్రీడలపై బెట్టింగ్కు పాల్పడుతూ చేడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. దీనితో పెద్ద మొత్తం డబ్బులు పోగోట్టుకోవడంతో తిరిగి డబ్బును సులభంగా డబ్బును సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం నిందితుడు మరో నిందితుడితో కల్సి చోరీలు చేసేందుకు సిద్ధమయినాడు. 2020 సంవత్సరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేయుసి, హనుమకొండ, మట్వాడ, ధర్మసాగర్, ఆలేర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పదిహేనుకు పైగా చోరీలకు పాల్పడ్డాడు. 2022 సంవత్సరంలో నిందితుడుని సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించడంతో పాటు నిందితుడిపై సుబేదారి పోలీసులు పీడీ యాక్ట్ ఉత్తర్వులు కూడా అమలు చేయడం జరిగింది. గత సంవత్సరం అక్టోబర్లో జైలు








నుండి విడుదలయిన నిందితుడు బెట్టింగ్ ఆడేందుకు నిందితుడు చోరీ చేసేందుకు సిద్ధపడి కొద్ది రోజులు డ్రైవర్ గా పనిచేస్తూనే తన యాజమానికి చెందిన ద్విచక్ర వాహనాలపై కాలనీలు తిరుగుతూ తాళం వేసి వున్న ఇండ్లను గుర్తించి చోరీ చేసేవాడు. ఈ విధంగా నిందితుడు రెండు చోరీలకు పాల్పడ్డాడని అన్నారు. కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల ఏప్రిల్ వడ్డేపల్లిలో పరిమళకాలనీలో చోరీకి పాల్పడగా, ఈ నెల 12వ తేదిన కోమటిపల్లి పోలీస్ కాలనీలో తాళాలు పగులగోట్టి చోరీకి పాల్పడి విలువైన బంగారు అభరణాలను చోరీ చేసాడు. ఈ చోరీలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ అదేశాల మేరకు సిసిఎస్ మరియు కెయూసి పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితుడుని గుర్తించారు.

నిందితుడు ఈరోజు కేయూసి జంక్షన్ ప్రాంతంలో తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో కేయూ జంక్షన్లో వాహనాల తనీఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానస్పదంగా ద్విచక్రవాహనంపై వచ్చిన నిందితుడిని తనీఖీ చేయగా నిందితుడి వద్ద చోరీ సొత్తుతో పాటు తాళాలు పగులగోట్టేందుకు ఉపయోగించే ఇనుప రాడ్ల గుర్తించిన పోలీసులు నిందితుడిని పోలీసులు అదుపులో విచారించగా నిందితుడు పాల్పడిన చోరీలను అంగీకరించారు. నిందితుడిని సకాలంలో పట్టుకోని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన డిసిపి మురళీధర్, క్రైమ్ ఏసిపి దేవిడ్ రాజు, సిసిఎస్, కెయూసి ఇన్స్పెక్టర్లు రమేష్ కుమార్, దయాకర్, ఎస్.ఐ రాజేందర్, విజయ్ కుమార్, ఏఏఓ సల్మాన్పషా, హెడ్ కానిస్టేబుల్ జంపయ్య, కానిస్టేబుళ్ళు వంశీ, చంద్రశేఖర్, సదానందం, ఎన్. శ్రీకాంత్, వినోద్, నరసింహులు, నజీరుద్దీన్, ఐటీకోర్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్‌ను పోలీస్ కమిషనర్ అభినందించారు.



### చింతల్‌లో ఉచిత మెగా
## వైద్య, ఆరోగ్య శిబిరం సక్సెస్
#### 824 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

**సికింద్రాబాద్ మే 20 (ప్రజామంటలు):** చింతల్‌లోని భగత్ సింగ్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీ.ఎస్.ఆర్.) సహకారంతో జనహిత సేవా ట్రస్ట్ సంస్థ శనివారం ఉచిత మెగా వైద్య, ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించింది. ఉదయం 9 నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన మెడికల్ క్యాంపులో మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ వైద్య నిపుణులు క్యాంపుకు వచ్చిన 824 మంది పేషంట్లకు ఆర్.బీ.ఎస్, హెచ్.జీ, బీపీ, ఫిజియోథెరపీ, ఈసీజీ వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భరత్ సింహారెడ్డి, కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కార్పోరేట్ ఎఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ పీసపాటి రవికుమార్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

### మినీ స్టేడియం వద్ద
## పడిపోయిన చెట్లు, తొలగింపు

**జగిత్యాల మే 20 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణములో వివేకానంద మినీ స్టేడియం వద్ద ఈదురుగాలులకు చెట్టు కింద పడిపోగా వెంటనే





స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్. వివేకనంద మిని స్టేడియం వద్ద ఈదురు గాలులకు చెట్టు కింద పడిపోగ రాకపోకలకు ఇబ్బంది ఏర్పడగా వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించి సిబ్బందితో పడిపోయిన చెట్టును తొలగించారు. వీరి వెంట కౌన్సిలర్ చుక్క నవీన్, డి.ఈ రాజేశ్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల యెల్లం, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

### మహిళలను, ఆడపిల్లలను
## వేదిస్తే కఠిన చట్టాలున్నాయి
#### సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశం

**చొప్పదండి మే 20 (ప్రజామంటలు):** చొప్పదండిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గల డా.బిఆర్ అంబేద్కర్ సమావేశ మందిరములో ఎంపిపి చిలుక రవీంధర్ అధ్యక్షతన అంగన్‌వాడీ టీచర్ల కు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ




ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశం ముఖ్య అతిధిగా పాల్గొని గృహహింస చట్టం, లైంగిక నిరోధక చట్టం, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఎంపిపి చిలుక రవీంధర్ గారు మహిళలకు, ఆడపిల్లలకు ఏదైనా ఆపద ఉంటే న్యాయ సేవ అధికార సంస్థ ను కానీ 1098 ఉచిత నెంబర్ ను కానీ సంప్రదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కస్తూరి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కౌన్సిలర్ పి. భూమేష్ న్యాయ వాది మహేష్, సూపర్వైజర్ రమాదేవి అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### జనగామలోని రైస్ మిల్లు
## తనిఖీ చేసిన సి.పి. ఏ.వి. రంగనాథ్

**జనగామ మే 20 (ప్రజామంటలు):** జనగామ, బచ్చన్నపేట మార్గంలోని ధాన్యం దేవి రైస్ మిల్లును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్



అధికారులతో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇప్పటి వరకు మిల్లు వచ్చిన ధాన్యం వివరాలు, వచ్చిన ధాన్యంలో తరుగు వివరాలతో పాటు ధాన్యం తూకం నిర్వహిస్తున్న తీరును పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు జితేందర్ రెడ్డి, తిరుమల్ పాల్గొన్నారు.

# యువతకు క్రీడా సామాగ్రి అందించాలి

**జనగామ మే 20 (ప్రజామంటలు):** క్రీడా కారులకు క్రీడా సామాగ్రి గ్రామాల్లో ఇప్పటికీ వరకు ప్రభుత్వం ఇవ్వలేదని వెంటనే యువతకు ప్రతి గ్రామాల్లో ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం కలక్టర్



కార్యాలయంలో ఏ.ఒ. కు మెమొరాండం అందజేశారు. ఈ వినతిపత్రం వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్నడు లేని విధంగా.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చీఫ్ మినిస్టర్ కప్-2023 పేరుతో పెద్ద ఎత్తున పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందుకోసం స్పోర్ట్స్ ఆథారిటీ సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలు ఈ నెల 28వరకు జరగనున్నాయి. ఇందులో భాగంగానే 18 క్రీడాంశాలలో సీఎం కప్ పోటీల నిర్వహించనుందిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత క్రీడల్లో నిమగ్నం అవ్వడం వలన వ్యసనానికి దూరం అవుతారని, క్రీడలను ప్రోత్సహించడం మంచి తరుణం అని, అదే విధంగా యువత శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా దృఢంగా ఉంటారని, గ్రామీణ స్థాయిలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం ఉపయోగపడలంటే క్రీడా సామగ్రి ఏర్పాటు చేసి ఒక ట్రైనర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలకు యువత భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు ఈ వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు ప్రదీప్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన యువతి మోసం చేసిందని యువకుడి ఆత్మహత్య

**భీమదేవరపల్లి మే 20 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మండ కరంచంద్ కుమారుడు మండ సాయిచంద్ (24) గ్రామంలోనే హెూటల్ నడుపుకుంటారు. కొంత కాలంగా ఇదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమి స్తున్నానని పేర్కొన్నాడు. అయితే ఆ అమ్మాయి తనను మోసం చేసి వేరొక యువకుడితో సంబంధం పెట్టుకుందని సూసైడ్ సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు తన సెల్ ఫోన్‌లో చనిపోయే ముందు సెల్ఫీ వీడియో రికార్డు చేసుకున్నాడు. ఈ నెల 17వ తేదీన హనుమకొండ లోని జులైవాడకు చెందిన గిన్నె విష్ణువర్ధన్ అనే వ్యక్తి, అమ్మాయి ఉండే జూలాయివాడకి తనను పిలిపించుకొని దారుణంగా కొట్టి, ఇబ్బందులకు గురి చేసి బెదిరించారని వీడియోలో తెలిపాడు. ఈ విషయమై హన్మకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా విష్ణువర్ధన్ ను, ఆ అమ్మాయిని కనీసం పిలిపించి పోలీసులు ఎటువంటి ఎంక్వయిరీ కూడా చేయలేదని తెలిపాడు. ఆ అమ్మాయి, విష్ణువర్ధన్ నన్ను చాలా టార్చర్ చేశారని, వారు పెళ్లి చేసుకోవడం లేదని నువ్వే చేసుకో అని నన్ను నమ్మించి లాస్ట్ కి మోసం చేశారని, నా జీవితంతో ఆడుకున్నారని వారిని విడిచిపెట్టొద్దంటూ వీడియోలో తెలిపాడు. శనివారం అమ్మాయి పుట్టినరోజు సందర్భంగా అర్ధరాత్రి 12 గంటల తర్వాత అమ్మాయికి శుభాకాంక్షలు తెలిపి చనిపోతున్నట్లు పేర్కొన్నాడు. ఆ అమ్మాయి ప్రతి సంవత్సరం చేసుకునే పుట్టినరోజున తన మరణం గుర్తుకు రావాలని, అందుకే ఇప్పటిదాకా చనిపోకుండా ఆగానని వీడియోలో తెలిపాడు. చాలా ఆలోచించాను ఇంతకు మించి వేరే మార్గం లేదంటూ అక్క, బావ, అమ్మ, నాన్న, స్నేహితులందరూ క్షమించండని, మీరు మంచిగా ఉండండి. ఈ బాధను నేను భరించలేక పోతున్నాను అంటూ మీ ప్రేమని, మీ స్నేహాన్ని మిస్ అవుతున్న అంటూ, ఫ్యాను కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వారిద్దరిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టకండంటూ నేను చనిపోయాక ఆ అమ్మాయిని తీసుకువచ్చి నా శవాన్ని చూపించండి, ఇదే నా చివరి కోరిక అంటూ వీడియోలో తెలిపాడు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై మహేందర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.



## కోరుట్లలో ఘోర రోడ్డు ప్రమాదం : భార్య, భర్త మృతి

**కోరుట్ల టౌన్ మే 21 (ప్రజామంటలు):** పట్టణంలోని కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌక్ వద్ద జాతీయ రహదారిపై ఘోర



రోడ్డు ప్రమాదం జరిగింది ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో కోరుట్ల మండలం తిమ్మాయపల్లె గ్రామానికి చెందిన సుర భీమయ్య (33) లారీ టైర్ల కిందపడి మృతి చెందగా అతని భార్య ప్రేమలత తీవ్ర గాయాలపాలు కాగా ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్తే కోరుట్ల మండల తిమ్మాయపల్లె గ్రామానికి చెందిన సుర భీమయ్య, అతని భార్య ప్రేమలత ఇద్దరు పనుల నిమిత్తం మోటర్ సైకిల్ పై కోరుట్ల పట్టణానికి వచ్చారు. ఈ క్రమంలో కోరుట్ల కొత్త బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న అర్జె 11 జి.బి 0843 నంబర్ గల లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో భీమయ్య అక్కడిక్కడే మృతి చెందగా, ప్రేమలతకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం కరీంనగర్ ఏరియా ఆసుపత్రికి తరలించేలోపు మార్గ మధ్యలో మృతి చెందింది.

వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. తల్లిదండ్రుల మృతితో వారి ముగ్గురు కుమారులు అనాథలయ్యారు. సంఘటన స్థలానికి కోరుట్ల సి.ఐ. ప్రవీణ్ కుమార్ చేరుకొని పరిశీలించారు. ఘటన స్థలంలో బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా వారి అంతిమ సంస్కారాల కోసం డా. కల్వకుంట్ల సంజయ్ మండల పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ ద్వారా రూ.10,000/- ఆర్థిక సాయం అందించారు.

# పరిసరాల పరిశుభ్రత మన ప్రథమ కర్తవ్యం





**జగిత్యాల మే 20 (ప్రజామంటలు):** శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో తేదీ 17 నుండి 23-05-2023 వరకు జరిగే ప్రత్యేక సానిటేషన్ కార్యక్రమం గురించి జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ మరియు అడిషనల్ డిఆర్డిఏ నరేష్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.

ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ... గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని సానిటేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటిస్తూ ప్రజలందరూ వారి వారి ఇండ్ల ఆవరణంలోనీ నీరు నిల్వ ఉండకుండా చేయించాలి. దీని ద్వారా దోమల పెరుగుదల నివారించడం జరుగుతుంది మరియు సీజనల్ వ్యాధులకు ప్రజల గురికాకుండా ఉంటారని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసమే సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పెరిగాయని, ప్రతి గ్రామంలో నర్సరీ, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, ట్రాక్టర్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని జెడ్పీ ఛైర్పర్సన్ అన్నారు.

ప్రత్యేక సానిటేషన్ కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించి జగిత్యాల జిల్లాను తెలంగాణ లోనే ముందు వరుసలో ఉండాలని అన్నారు.

## తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023 ఆవిష్కరణ



**హైదరాబాద్ మే 20 (ప్రజామంటలు):** మంత్రుల నివాస ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రచురణను వినోద్ కుమార్ ఆవిష్కరించారు. 350 రూపాయల వరకు వ్యయం అయిన ఈ ప్రచురణను విద్యార్థులకు సబ్సిడీపై కేవలం 150 రూపాయలకే అందించనున్నట్లు వినోద్ కుమార్ తెలిపారు. మొత్తం 12,000 వేల కాపీలను అధికారులు ముద్రించారని, ఒక్కొక్క ప్రచురణ 311 పేజీలతో కూడి ఉందని వినోద్ కుమార్ తెలిపారు. ఆన్ లైన్ లో, వెబ్ సైట్ లో ప్రతి ఒక్కరికీ ఆదివారం నుంచి అందుబాటులో ఉంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ఉండే చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఆఫీస్‌లో ఈ ప్రచురణలు ఫిజికల్ కాపీలు అందుబాటులో ఉంటాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వివిధ రంగాల మేధావులు, సామాజికవేత్తలు, ప్రజలు, పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థులకు ఈ ప్రచురణ ఎంతో ఉపయోగకరం అని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వినోద్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ స్టాటిస్టికల్ శాఖ డైరెక్టర్ జీ. దయానంద్, టీ.ఎస్.డి.పీ.ఎస్. కార్యనిర్వాహక అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.




### బన్సీలాల్ పేటలో
## ఆర్.ఆర్.ఆర్. సెంటర్ ప్రారంభం
#### పాత వస్తువుల సేకరణ
#### పేదవారికి అందచేసే వినూత్న ప్రోగ్రాం

**సికింద్రాబాద్, మే 20 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ కీస్ బ్లాక్ కమ్యూనిటీ హాల్ లో జీహెచ్ఎమ్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్.ఆర్.ఆర్.) సెంటర్ ను శనివారం కార్పొరేటర్ హేమలత ప్రారంభించారు. ఎవరైన తమ ఇంట్లో నిరుపయోగమైన, పాత బుక్స్, సోఫా, కుర్చీలు, లాంటి వస్తువులు ఆర్.ఆర్.ఆర్. సెంటర్ లో అప్పగిస్తే, వాటికి అవసరమైన మరమ్మతులు నిర్వహించి, పేదవారికి అందచేస్తామన్నారు. అపార్ట్మెంట్ ల్లో పెద్ద సంఖ్యలో వస్తువులు ఉన్నట్లయితే సెంటర్ కు ఫోన్ చేస్తే, సిబ్బంది వాహనంతో వచ్చి, వస్తువులను తీసుకెళ్తారని అధికారలు తెలిపారు. దీనివలన బహిరంగ ప్రదేశాలు, రోడ్లపైన, పక్కన వస్తువలను పడవేయడం తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎమ్సీ సిబ్బంది శ్రీనివాస్, తేజ, బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం, లక్ష్మీపతి పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్

**జగిత్యాల మే 20 (ప్రజామంటలు):** స్థానిక 11 వ వార్డు హెచ్.పి. బీడీ కంపనీ యందు ఆర్ఆర్ఆర్ సెంటర్ (రెడ్యూస్, రియూస్, రీ సైకిల్) సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... ఇండ్లలో



పనికిరాని దుస్తులు, వస్తువులు, ప్లాస్టిక్ స్క్రాప్ మొదలగునవి ఇట్టి ఆర్ఆర్ఆర్ సెంటర్ల యందు అందజేసిన తిరిగి పనికొచ్చే విధముగా చర్యలు చేపట్టబడునని, ఇట్టి సెంటర్లను పట్టణములో వార్డుల ముఖ్య కూడలిల యందు ఏర్పటు చేయడం జరుగునని కావున పట్టణ ప్రజలు అందరు మీ ఇండ్లలోని పనికి వస్తువులు, దుస్తులు బయట పారవేయకుండా ఆర్ఆర్ఆర్ సెంటర్ల యందు అందజెయాలని, పట్టణమును పరిశుభ్రంగా ఉంచాలని కోరినారు. ఇట్టి కార్యక్రమములో డి.ఈ రాజేశ్వర్, సానిటరీ ఇన్స్ పెక్టర్ బాలఎల్లం, టి.యం.సి. రజిత, ఆర్.పి లు ఉన్నారు.

### మేకలమండి స్కూల్‌లో
## ముగిసిన సమ్మర్ క్యాంపు
#### కంప్యూటర్ కోర్సులు, డ్రాయింగ్, ప్రాజెక్ట్ వర్క్‌లో శిక్షణ
#### స్టూడెంట్స్ కు సర్టిఫికెట్స్ అందచేత

**సికింద్రాబాద్ మే 20 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో టాలెంట్ స్ప్రింట్, గూగుల్ సంయుక్తంగా నిర్వహించిన సమ్మర్ క్యాంపు శనివారం ముగిసింది. చిన్నారులకు క్యాంపులో కంప్యూటర్ కోర్సులు, డ్రాయింగ్, ప్రాజెక్ట్ వర్క్ లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు



కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు స్ఫూర్తి, రాహుల్, రోహిత్, హెడ్మాస్టర్ మల్లికార్జున్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణానికి చెందిన అడ్వకేట్ చిలువేరి చంద్ర ప్రకాష్ భార్య విజయ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట పద్మశాలి సంఘం అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్, కౌన్సిలర్ లు అడువాల జ్యోతి లక్ష్మన్, క్యాదాసు నవీన్, తదితరులు ఉన్నారు.

జగిత్యాల పట్టణంలో శనివారం ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో, కృష్ణానగర్‌లో చెట్టు విరిగి కరెంటు





కరెంట్ స్తంభంపై పడగా, రెండు కార్లు ధ్వంసం అయ్యాయి.



## ట్రాన్స్‌జెండర్ అప్సర పుట్టినరోజు పండ్లు పంపిణి

**జనగామ మే 20 (ప్రజామంటలు):** జనగామ పట్టణానికి చెందిన ట్రాన్స్ జెండర్ అప్సర పుట్టినరోజున వృద్ధులకు చిన్న పిల్లలకు వర్ధన్ ఆశ్రమం, రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ట్రాన్స్ జెండర్ చంద్రగిరి రవి, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి సల్లా మహేష్ ను అభినందించారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ సమాజ సేవలో ట్రాన్స్ జెండర్లు అనేక సేవా కార్యక్రమాలు కరోనా కష్టకాలంలో కూడా సేవలందించారన్నారు. మానవత్వం చాటుకుంటున్న ట్రాన్స్ జెండర్ లను అందరూ మనలో ఒకరిని చూడాలని, ఈ మార్పును స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్ర ప్రవీణ్, వెంపటి అజయ్, ఝాన్సీ, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ప్రతిష్టా కార్యక్రమం

**కోరుట్ల టౌన్ మే 21 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని సాయిరాం కాలనీలో గల భక్తఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహా సహిత ధ్వజ స్తంభ ప్రతిష్ట పట్టణ పురోహితులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ వైదిక





నిర్వహణలో ప్రారంభం అయ్యింది. దీనిలో భాగంగా ఉదయం 8-00 గంటల నుండి విగ్రహాల ఊరేగింపుతో పుణ్యాహావాచనం, గౌరీ, గణపతి పూజ, నవ గ్రహ సర్వతో భద్ర మండల, క్షేత్ర పాలక, యోగిని, వాస్తు, మండల పూజలు తర్వాత స్థాపితా దేవతా హెూమాలు నిర్వహించారు. సాయకాలం ప్రతిష్ట విగ్రహాలకు జలాది వాసం జరిగింది. ఈ కార్యక్రమం లో అర్చకులు భానుమూర్తి శర్మ, ఫణింద్ర శర్మ, సంపత్ కుమారా చార్య, అరుణ్ శర్మ,సునీల్ దేవాలయం కమీటీ సభ్యులు కంచ కుమార స్వామి, విలాసాగర్ రవి, సత్యనారాయణ, పాయికారి రవి, నడిగడ్డ రాజు, సునీల్, ప్రశాంత్, శ్రీను మరియు మనోహర చారీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమంలో పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్...

**రాం గోపాల్ పేట్ డివిజన్ మే 20 (ప్రజా మంటలు) :**
శనివారం రాంగోపాల్ పేట్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ "బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమం " లో భాగంగా








నల్లగుట్ట తదితర ప్రాంతాలలో పలు పనులను పర్యవేక్షణ చేశారు అందులో ముఖ్యంగా :

1. నాళాల పూడికతీత పనుల పర్యవేక్షణ.
2 మురుగునీటిపారుదల మరియు కలుషిత మంచినీటి సమస్యలపై ప్రభుత్వ అధికారులు డి ఈ సంతోష్ కుమార్ (జిహెచ్ఎంసి), మేనేజర్ సురేష్ తదితర అధికారులతో చర్చించడం జరిగింది.
3. వాడల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టి దిబ్బలు, తదితర వ్యర్థ పదార్థాల తరలింపు.
4. ప్రభుత్వ పాఠశాల నల్లగుట్ట జై లైన్ లో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమం.
5. స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహణపై ప్రధానోపాధ్యాయులతో చర్చ చేశారు.

ఇతర కార్యక్రమాలలో సూపర్వైజర్ శ్రీనివాస్,
ఏ ఈ తేజస్విని తో పాటు సీనియర్ బిజెపి నాయకులు చీర శ్రీకాంత్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరం చేస్తే శిక్ష తప్పదు..

**- జిల్లా ఎస్పి ఎగ్గడి భాస్కర్.**

**జగిత్యాల మే 20 (ప్రజా మంటలు):** సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ



నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, క్షణికా వేశంలో చేసిన నేరాలకైనా, శిక్షలు తప్పవని అందరూ గమనించాలని సూచించారు.

అదేవిధంగా 2023 సంవత్సరంలో ఇప్పటి వరకు జగిత్యాల జిల్లా లో నేరం చేసిన వారికి పలు కేసులలో కఠినమైన శిక్షలు విధించడం జరిగిందని ముఖ్యంగా అందులో (5) కేసులలో గౌరవ కోర్టు జీవిత ఖైదు విధించినట్టు తెలిపారు.

### 1.అప్పు తీర్చమన్నందుకు హత్య

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రవీంద్ర రోడ్డుకు చెందిన చంద్రశేఖర్ తన ఇంటి పక్కనే ఉండే శివరాజం నుంచి అవసరాల కోసం 2004లో 5000 అప్పు తీసుకున్నాడు శివరాజ0 ఎన్నిసార్లు అడిగినా చంద్రశేఖర అప్పు తీర్చకపోతే ఈ నేపథ్యంలో 2007 ఫిబ్రవరి 12న శివరాజు ఇంటికి వెళ్లి తన అప్పు తీర్చాలని పట్టబడుగా కోపోద్రిక్తుడైన చంద్రశేఖర్ శివ రాజ0 నీ తలపై రోగులుబండితో కొట్టాడు ఈ కేసులో నిందితునికి శిక్ష విధించడం జరిగింది

### 2.కొడుకుని చంపిన తండ్రికి యావ జీవ శిక్ష

పెగడపల్లి మండలం దోమలకుంటకు చెందిన నక్క రమేష్ డబ్బులు, పొలం విషయంలో భార్య గంగవ్వ కొడుకు జలంధర్ గొడవ పడడం జరిగింది ఈ నేపథ్యంలో నవంబర్ 12 2019 రోజున జలంధర్ ను రమేష్ కత్తితో పొడిచి చంపడం జరిగింది

### 3.తాతను చంపిన మనవడికి యావజీవ శిక్ష

మేడిపల్లి మండలం కల్వకోట గ్రామానికి చెందిన ఆది మల్లయ్య అతని మనవడు చందు చందు కి జరిగిన కుటుంబ తగాదాల్లో జనవరి 17 2022 రోజున తాత మల్లయ్య పై దాడి చేసి చెప్పడం జరిగింది

4.యువకుడిని హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన నిందితుడికి యావజీవ శిక్ష

ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామానికి చెందిన ఆవుట్ల అజయ్ ఆవుట్ల రాజేష్ యువతీ విషయంలో గొడవ జరగా ఇదే మనసులో పెట్టుకున్నా అజయ్ రాజేష్ నీ 2017 ఫిబ్రవరి 27న రాత్రి కోమటి కొండాపూర్ గ్రామ శివారులో తీసుకెళ్లి హత్య చేయడం జరిగింది

### 5.మహిళా హత్య కేసులో నిందితునికి యావజ్జీవ శిక్ష

మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన ఎల్లయ్య కోరుట్ల మండలం మోహన్రావుపేట శివారులో మహిళను హత్య చేయగా పోలీసులు మృతురాలి కాల్ రికార్డు ఆధారంగా మల్లయ్య నే హత్య చేసినట్లు గుర్తించి జైలుకు పంపించడం జరిగింది.

ఇట్టి నేరాలను పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ,ఇట్టి శిక్ష లు పడటానిక కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ జె.మల్లికార్జున్, ఎ.మల్లేశం, బాల త్రిపుర సుందరి , ఎస్. మురళి, రాజేష్, రజినీ, మాధవిలను అదేవిధంగా పోలీస్ శాఖ తరఫున ఇట్టి నేరపరిశోధన అధికరులైన బి. జనార్ధన్ రెడ్డి ఎడిషనల్ ఎస్పీ రిటైర్డ్. వి.సురేందర్ ఏసిపి, టి. సాయి మనోహర్ ఓ ఎస్ డి, కె.రాజశేఖర్ రాజు, సిఐ, కె. కిషోర్ సిఐ గార్లను కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ జి.రాజు నాయక్ ఎస్ఐ, యం.కిరణ్ కుమార్, డి.శ్రీధర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ డి.ఎల్లయ్య, కె. విద్యాసాగర్ లను తగురీతిలో వారిని సత్కరించి,వారికి రివార్డులు ఇచ్చుటకు ఉన్నాతాధికారులకు నివేధించడం జరిగింది అని తెలిపినారు.

## సౌత్ ఏషియన్ బేస్ బాల్ మెడల్ సాధించిన సహస్ర మాలను సన్మానించిన భారత్ సురక్ష సమితి నాయకులు....

**జగిత్యాల, మే 20 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సౌత్ ఏషియన్ బేస్ బాల్ ఇండియా తరపున ఆడి విజయం సాధించి మెడల్ సాధించినందుకు గాను సహస్ర మాలను అభినందించి శాలువాతో సన్మానించిన బారత్ సురక్ష సమితి నాయకులు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు...

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి చెందిన మామిడాల సహస్రమాల సౌత్ ఏషియన్ బేస్ బాల్ మెడల్ సాధించినందుకు గాను సహస్ర మాలను అభినందించిరు జగిత్యాల జిల్లాకు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అన్నారు.

ఇండియా తరపున ఆడడం ఎంతో గొప్ప విషయం ఎంతో మంది ,మహిళలకు స్ఫూర్తిదాయకం సహస్ర మాలని అన్నారు , మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మ్యన మహేష్, అకుబత్తిని శ్రీనివాస్, మ్యన శబరీ, చందా సుగునాకర్ రావు, జనార్ధన్ రెడ్డి, బండి సత్యం,



బండారి మల్లికార్జున, నరెందుల శ్రీనివాస్, వేముల పోచ మల్లు, రాజేందర్, సంపత్ రావు, సిరిపురం గంగారం, శ్రీనివాస్, లక్ష్మణ్ రెడ్డి, శ్రీరాములు, జిట్టవేణి అరుణ్ కుమార్, మ్యన సుధాకర్, కోలుగురి ప్రసాద్ రావు, వనమల సత్యనారాయణ, వేముల దేవరజం, కొత్త కొండ బాలయ్య, కుర్ర కృష్ణ, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా,శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, సత్యనారాయణ వ్రతములు, చండీ పారాయణం

**వారణాసి మే 20 (ప్రజా మంటలు):** మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవాసమితి 17వ వార్షికోత్సవ వేడుకలు (ఉత్తర్ ప్రదేశ్ )కాశీ పట్టణంలో ఈనెల 17 తేదీన ప్రారంభం కాగా 19 తేదీ శనివారం ఉదయం మార్వాడియువక సంఘ భవనంలోని వైదిక కార్యక్రమాలతో ఆధ్యాత్మికత సంతరించుకుంది.

మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకము ,శ్రీగణపతి, మహాలక్ష్మి హెూమము, సామూహిక శత చండీ పారాయణం నిర్వహించారు. మహన్యాస శత రుద్రాభిషేకం జరిగినంత సేపు భక్తులు స్వహస్తాలతో స్ఫటిక లింగానికి పంచామృతాలతో ఫల, రసాధులతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాలైన పుష్పాదులు మారేడు దళాలతో స్ఫటిక లింగాన్ని అలంకరించారు. ఇదిలా ఉండగా కొంతమంది సభ్యులు నైమిషారణ్యం లో సత్యనారాయనవ్రతములు చేసుకున్నారు.సాయంత్రంకాశీ మార్వాడీ యువక సంఘ భవనంలో స్థాపిత దేవతల









పూజలు, సాంస్కృతిక, భజన కార్యక్రమాలు, సంగనభట్ల నరేంద్ర శర్మ బృందం చే సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణ చేశారు. 21వ తేదీ వరకు శ్రీ గణపతి మహాలక్ష్మి, సుదర్శన ,రుద్ర సహిత శత చండీ యాగంతో ఐదు రోజులపాటు వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ఆధ్యాత్మిక, వైదిక కార్యక్రమాలు కొనసాగును. శ్రీ గణపతి సుదర్శన ,మహాలక్ష్మి హెూమాలతో ఆధ్యాత్మికత సంతరించుకుంది. ఈ సందర్భంగా వేదికను సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేకంగా అలంకరించారు ఐదు రోజుల వార్షికోత్సవ కార్యక్రమాల్లో సర్వ సభ్యులతో పాటు సమితి అధ్యక్షులు ధోర్బల కృష్ణమూర్తి శర్మ ,ప్రధాన కార్యదర్శి ఘణపురం రాంప్రసాద్ శర్మ, కోశాధికారి యలమంచి రామకృష్ణ శర్మ, కన్వీనర్ మహాదేవభట్ల లక్ష్మణ ప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షులు వడిగిచర్ల విష్ణుమూర్తి శర్మ, జోషి రమేష్, మహదేవభట్ల దిలీప్ కుమార్ శర్మ, చలివేంద్రి భవాని, సంయుక్త కార్యదర్శి జోషి సత్య నారాయణ రావు, రాజనాల వెంకటేశ్వర శర్మ, యలమంచి చంద్రశేఖర్ శర్మ, కశోజ్జుల త్రివేణి, కార్యనిర్వాహక కార్యదర్శి సిరిసిల్ల రాంప్రసాద్ శర్మ, వైదిక కార్యదర్శులు కొడకండ్ల రాధాకృష్ణ శర్మ,కూచి వంశీ కృష్ణశర్మ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మధునూరి మహాదేవశర్మ, విఠల మురళీధర శర్మ, శ్రవణ్ కుమార్ ఆచార్యులు, గోళ్ళ గోవర్ధనశర్మ, నిమ్మ రాజు చంద్రశేఖర్ శర్మ, దోమడాల విశ్వనాథరావు, మామిడాల రాణి సంయుక్త, ముఖ్య సలహాదారులు నెమ్మాని విష్ణుమూర్తి శర్మ, డాక్టర్ తుమ్మూరి లక్ష్మణ రావు, దామెర సత్యనారాయణ శర్మ, యలమంచి విఠలేశ్వర శర్మ తదితరుల నేతృత్వంలో, సర్వ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు.



## గ్రంథాలయ కార్యాలయంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారితో స్టూడెంట్‌కు అవగాహన

**జగిత్యాల 20మే(ప్రజా మంటలు):** జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో చైర్మన్ డా.గొల్లపల్లి చంద్ర శేఖర్ గౌడ్ వారి ఆధ్వర్యంలో టౌన్ ఎస్సై సందీప్ రోజువారీగా లైబ్రరీలో కాంపిటేటివ్ ఎగ్జాములకు ప్రిపేర్ అవుతున్న స్టూడెంట్ కు అవగాహన సదస్సు నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ స్థానిక టౌన్ ఎస్ఐ మన గ్రంథాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం సంతోషం ఇలాంటి ప్రోగ్రామ్ ద్వారా స్టూడెంట్ కు కొంత బూస్టింగ్ దొరుకుతుందని అన్నారు. జగిత్యాల టౌన్ ఎస్ఐ సందీప్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.కాబట్టి ఎగ్జామ్ ప్రిపేర్ అవుతున్న స్టూడెంట్స్ వారిని స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో ప్రభుత్వం ద్వారా వచ్చే జాబులు మీరు కూడా సాధించాలని కోరుకుంటున్నాను. నూతనంగా పదవి బాధ్యతలు తీసుకొని గ్రంథాలయంలో స్టూడెంట్స్కు అవగాహన కార్యక్రమం నిర్వహిం చిన అనంతరం ఎస్సైని చైర్మన్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సందీప్ వారి సిబ్బంది, లైబ్రేరియన్ శకుంతల, అటెండర్స్ అనిల్, రాజు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బి సి సంఘము పట్టణ అధ్యక్షుడుగా రాజేష్

**జగిత్యాల మే 20(ప్రజా మంటలు):** బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాసు గౌడ్ ఆదేశాలమేరకు పురెళ్ళ రాజేష్ ను జగిత్యాల నివాసిని మున్నూరు కాపు జగిత్యాల జిల్లా బీ. సి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు గా నియమిస్తూ నియమక పత్రాన్ని రాష్ట్ర బీ. సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గాజుల నాగరాజు అందజేయడం జరిగింది. తన నియమకనికి సహకరించి ప్రతి ఒక్కరికి



హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ప్రభాకర్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరామ్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు ఓరగంటి పెద్దిరాజ్, కాళ్ల రాజయ్య,బాలే వరుణ్ గంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు అభినందనలు బహుమతులు వితరణ

**జగిత్యాల, మే 20( ప్రజామంటలు):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ బడుతున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా జగిత్యాల మండల స్థాయిలో నిర్వహించబడ్డ కబడ్డీ పోటీలలో పొలాస స్కూల్ జట్టు ద్వితీయ స్థానాన్ని గెలుచుకుంది. అదేవిధంగా పొలాస గ్రామానికి చెందిన పడాల యశ్వంత్ 400 మీటర్ల పరుగు పందెంలో, 100




మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానాలను పొందారు. ఈ క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో సైతం పాల్గొంటారు.
జగిత్యాల అదనపు కలెక్టర్ మంద మకరంద చేతుల మీదుగా క్రీడాకారులు బహుమతులను అందుకున్నారు. గెలిచిన క్రీడా కారులను పిఈటీ దయాకర్ ,ప్రధానోపాధ్యాయులు నరేందర్ లు అభినందించారు. బహుమతి ప్రధానోత్సవంలో ఎంఈఓ గాయత్రి, ఎంపీడీవో రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 22న జగిత్యాల జిల్లా బంద్ సక్సెస్ చేయండి

### స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనండి : ప్రజలను కోరిన జిల్లా రైతాంగం

**జగిత్యాల, మే 20 (ప్రజా మంటలు):** ఆరుగాలం రైతన్నలు కష్టించిన పంటలను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లోకి పోతే మిల్లర్లు తాలు తప్ప పేరిట రైతులను దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వ ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని దోపిడీని నిరసిస్తూ ఈ నెల 22న తలపెట్టిన జగిత్యాల బంద్ ను అన్ని వర్గాల ప్రజలు బంద్ కు సహహకరించి విజయవంతం చేయాలని జిల్లా రైతాంగం ప్రజలను కోరారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఆరుగాలం ఎన్నో వ్యయ ప్రమాసాలకు ఓర్చి చేతికి అందిన తర్వాత కూడా కొనుగోలు కేంద్రాల్లో తమ తాలు, తప్ప, తరుగు పెరిత పెడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతానికి నేటికీ నిబందనలలో తేడా లేకపోయినా గతంకంటే నాణ్యమైన ధాన్యం అందిస్తున్నా తాలు తప్ప పేరుతో క్వింటాలుకు 5 నుంచి10, 8,9 కిలోలు అధిక తూకం వేస్తున్నటువంటి పరిస్థితి కొనుగోలు కేంద్రాల్లో కనిపిస్తోందన్నారు. దీనిపై ఎన్ని నిరసనలు తెలిసినా ప్రభుత్వ యంత్రాంగం చేసే చర్యలు ప్రకటనల వరకే పరిమితపుతున్నాయని అన్నారు. ఆచరనలో పూర్తిగా విఫలం




కావడంతో రైతులు ఆరుగాలం పండించిన కష్టాన్ని మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నేడు ఉందన్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో జగిత్యాల జిల్లా రైతాంగం తరుపున 22న సోమవారం రోజున జిల్లా బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లా బంద్‌కు అన్ని వర్గాలు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు పలికి ఈ బంద్ ను విజయవంతం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చేల రైతుల పోరాటానికి సహకరించాలని జగిత్యాల జిల్లా రైతాంగం కోరారు. ఇందులో జిల్లా రైతులు మ్యాకల మహేష్, కొట్టాల మోహన్ రెడ్డి, వేముల కరుణాకర్, క్యాతం సాయిరెడ్డి, సామి రెడ్డి, బుచ్చి రెడ్డి, బందెలా మల్లయ్య, మెక్కొండ రామి రెడ్డి, నర్సారెడ్డి, రాకేష్, అఖిల్, రమేష్ లు ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY VNARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206, PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR: CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com